www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 315 శనివారం, జూలై 26, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్..!

## ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

- రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌పై పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత
- ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని 2022లో పిటిషన్ దాఖలు
- ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ
- జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా ఉందని వ్యాఖ్య







**న్యూఢిల్లీ,జూలై25 :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. మిగతాది 2లో...

# కర్నూలు జిల్లాలో డ్రోన్ నుంచి క్షిపణి పరీక్ష..

- ◆ట్వీట్ చేసిన రాజ్‌నాథ్ సింగ్
- ◆కర్నూలులోని ఎన్‌ఓఏఆర్‌లో ప్రతిష్ఠాత్మక పరీక్ష
- ◆డీఆర్డీవో, క్షిపణి అభివృద్ధి భాగస్వాములను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్
- ◆'ఎక్స్' వేదికగా ఫొటోను పంచుకున్న కేంద్ర మంత్రి



**కర్నూలు :** డ్రోన్ నుండి క్షిపణి ప్రయోగాన్ని విజయవంతంగా పరీక్షించినట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ పరీక్ష ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గల నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్‌ఓఏఆర్)లో జరిగింది. ఈ ప్రయోగానికి సంబంధించిన ఫొటోను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. డీఆర్డీఓ, ఈ క్షిపణి అభివృద్ధి మరియు తయారీలో భాగస్వాములైన ఎంఎస్ఎంఈలు, స్టార్టప్స్‌లను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారుమిగతాది 2లో...

# మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

- మోదీ విదేశీ పర్యటనలు..
- ఒక్క ఫ్రాన్స్ పర్యటనకే రూ.25 కోట్లు
- ఇటీవలి ఐదు దేశాల పర్యటనకు రూ.67 కోట్లు
- రాజ్యసభలో విదేశాంగ శాఖ వెల్లడి



2లో.

# అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

## రివిజన్ పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్,జూలై25 :** ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చింది.మిగతాది 2లో...

# 'బంగారు కుటుంబాల'ను దత్తత తీసుకుంటా

- చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం..
- పేదరికంపై చేస్తున్న పోరులో తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారన్న చంద్రబాబు
- ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్న ముఖ్యమంత్రి




ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనలో భాగంగా తాను కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు. సచివాలయంలో జీరో పావర్టీ – పీ4పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని ఆయన అన్నారు. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పీ4లో కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదే అని ఆయన అన్నారు.
మిగతాది 2లో...

# ఐదోరోజూ సాగని పార్లమెంట్

- ఉభయ సభల్లో విపక్షాల నిరసన
- సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు



2లో.

# మొదటి దశ మూడేళ్లలో పూర్తి

- విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టులపై మంత్రి నారాయణ కీలక ప్రకటన
- మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని వెల్లడి
- విజయవాడ మెట్రోకు రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామన్న మంత్రి
- ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్టా, టిప్సా కన్సల్టెన్సీలతో అవగాహన ఒప్పందం

**విజయవాడ :** విశాఖపట్నం, విజయవాడ మెట్రో మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈ రెండు ముఖ్య నగరాల మెట్రో ప్రాజెక్టులకు నిధుల కేటాయింపునకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
మిగతాది 2లో...



# బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

- కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది
- ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు
- బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జూలై25 :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారుమిగతాది 2లో...



# తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

## 28న జరపాలని సిఎం నిర్ణయం



2లో.

# 'బంగారు కుటుంబాల'ను దత్తత తీసుకుంటా

(మొదటి పేజి తరువాయి)

గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్‌ఆర్‌ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. లక్ష్యం నెరవేరడానికి మరో రెండు లక్షల మంది మార్గదర్శులు అవసరమని తెలిపారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని, విశాఖపట్నం చివరలో ఉందని అధికారులు వివరించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ సందేశం రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

(మొదటి పేజి తరువాయి)

కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ జరపనుంది. ఓబుళాపురం మైనింగ్ కేసులో వై.శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరులో సీబీఐ కోర్టు కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలుచేశారు. ఉమ్మడి ఎపిలో 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఓఎంసీ మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరఫు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓఎంసీ లీజులు కట్టబెట్టడానికి అమె అన్ని రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. ఈ కేసులో ఆరో నిందితురాలైన శ్రీలక్ష్మి.. వాస్తవాలను తొక్కిపెట్టి మరోసారి ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారంటూ తెలంగాణ హైకోర్టుకు సీబీఐ నివేదించింది. గతంలో దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం.. శ్రీలక్ష్మి పిటిషన్‌ను అనుమతించింది. ఆమెను కేసు నుంచి తప్పిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీచేయడం సరికాదని అభిప్రాయపడింది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ చేపట్టాలంటూ ఈ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీన్ని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది. గతంలో ఇదే కేసులో ఆమె పిటిషన్లను ఈ హైకోర్టు కొట్టేసిందని తెలిపింది. ఈ విషయాన్ని ప్రస్తుత రివిజన్ పిటిషన్‌లో ప్రస్తావించకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారంది. ఓఎంసీకి లీజుల మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు- స్పష్టమైన ఆధారాలున్నాయని, కింది కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని తెలిపింది. సీబీఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు శ్రీలక్ష్మి పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# కర్నూలు జిల్లాలో డ్రోన్ నుంచి క్షిపణి పరీక్ష..

(మొదటి పేజి తరువాయి)

సంక్లిష్టమైన సాంకేతికతను అర్థం చేసుకోవడంతో పాటు ఉత్పత్తి చేయగల సామర్థ్యం భారతదేశానికి ఉందని ఈ పరీక్ష నిరూపించిందని ఆయన పేర్కొన్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణిని యూఏవీ లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్‌పీజీఎం)-వీ3గా వ్యవహరిస్తున్నారు. అయితే, దీని సాంకేతిక వివరాలను వెల్లడించలేదు. గతంలో డీఆర్డీవో పత్రాలు, బహిరంగ సమాచారం ప్రకారం గతంలో పరీక్షించిన యూఎల్‌పీజీఎం-వీ2 వేదికపైనే దీనిని అభివృద్ధి చేశారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలోని డీఆర్డీవోకు చెందిన ఎన్‌ఓఏఆర్ పరీక్ష కేంద్రాన్ని దీని కోసం ఎంచుకున్నారు. గతంలో కూడా ఇక్కడ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను పరీక్షించేందుకు ఇదే వేదికను ఉపయోగించారు. ఈ ఆయుధం ఫిక్స్‌డ్‌వింగ్ మానవరహిత విమానాలను కూల్చివేయడానికి ఉపయోగిస్తారు.

# మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

**మోదీ విదేశీ పర్యటనలు..**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించి గత మూడేళ్లలో రూ.295 కోట్లు ఖర్చయిందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు గురువారం రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. ఇందులో మోదీ పర్యటనలకు సంబంధించి ఏ దేశానికి వెళ్లినపుడు ఎంత ఖర్చయిందనే వివరాలను ఆయన వెల్లడించారు.2021 నుంచి 2024 మధ్య కాలంలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి దాదాపు రూ.295 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఒక్క ఫ్రాన్స్ పర్యటన (2025) కే రూ.25 కోట్లు ఖర్చయిందని వివరించారు. 2023 జూన్ లో మోదీ అమెరికా పర్యటనకు రూ.22 కోట్లు ఖర్చయిందన్నారు. ఇటీవల మోదీ ఐదు దేశాలలో పర్యటించగా దీనికోసం రూ.67 కోట్లు ఖర్చయిందని తెలిపారు. ఈ ఏడాదిలో మోదీ మారిషస్, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలలో పర్యటించారు. అయితే, ఈ దేశాలకు సంబంధించిన ఖర్చులను మాత్రం మంత్రి వెల్లడించలేదు.

# మొదటి దశ మూడేళ్లలో పూర్తి

(మొదటి పేజి తరువాయి)

దీంతో ఇందుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతమైంది. మెట్రో ప్రాజెక్టు, పర్యవేక్షణ, సాంకేతిక సహకారంపై కన్సల్టెన్సీలతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది.మంత్రి సమక్షంలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్ట్రా, టిప్సా కన్సల్టెన్సీల ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, విశాఖ మెట్రో ఫేజ్ 1లో భాగంగా 46.23 కిలోమీటర్లు పనులకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఫేజ్-2లో మరో 30 కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. విజయవాడ మెట్రో రైలుకు మరో రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామని వెల్లడించారు.

# తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

**28న జరపాలని సిఎం నిర్ణయం**

హైదరాబాద్,**జూలై 25** : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది.మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు.

# ఐదోరోజూ సాగని పార్లమెంట్

**ఉభయ సభల్లో విపక్షాల నిరసన**

**సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు**

**న్యూఢిల్లీ,జూలై25**: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

# జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్..!

జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థికరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు.జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ ప్రక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ ప్రక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# ఉచిత బస్సులో ఇన్ని కొర్రీలా

**ఎక్స్ వేదికగా షర్మిల విమర్శలు**

విజయవాడ,జూలై25: ఆంధప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకని అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అన్నారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండని ఆమె సూచించారు.

# బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

(మొదటి పేజి తరువాయి)

42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు.బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు. రాజకీయ లబ్ది కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటు-దన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

-----------

# బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

**నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు**

హైదరాబాద్,జూలై25 : వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్- బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు- సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే



అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి

**వైద్యులు సమయ పాలన పాటించాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 25 (పీపుల్స్ న్యూస్):**వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.శుక్రవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకొని, వర్షాకాలంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కు వచ్చే జ్వర పిడుతులకు ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని, మందుల నిల్వలు సరిపడే విధంగా ఉన్నాయ అని,వివరాలు అడుగగా, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్. శ్రవణ్ కుమార్ జ్వరంతో బాధపడుతున్న ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు చేస్తున్నామని, దానితోపాటు దోమల నియంత్రణ చర్యలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని, పెద్దవారికి టాబ్లెట్స్, చిన్నపిల్లలకు పౌడర్ రూపంలో ఉన్న మందులను చికిత్సగా ఇస్తున్నామని తెలిపారు.అనంతరం ఆయుష్ సెంటర్ను సందర్శించి ఎటువంటి సమస్యలతో ఆయుష్ సెంటర్కు ప్రజలు వస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకోగా, చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, అనోరెక్టల్, సాధారణ జబ్బులతో ఎక్కువ వస్తున్నారని వారికి చికిత్సలు జేస్తున్నామని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఫీవర్ సర్వే చేయాలని ప్రతిరోజు 20 ఇంటింటి సందర్శన భావించాలని దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆయుష్ డాక్టర్ సంధ్య ఫార్మసిస్ట్ ఉషారాణి, ఆరోగ్య కార్యకర్తలు మంజుల,వసంత,ఆశా కార్యకర్తలు సుధారాణి, రేణుక, రజిత,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ

**మహాసభను విజయవంతం చెయ్యండి**
**జాతీయ మహాసభ వాల్పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో**
**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 25 ( పీపుల్స్ న్యూస్)** దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి..బీసీ డిమాండ్ల సాధన కోసం భవిష్యత్ కార్యాచరణను దేశవ్యాప్తంగా రూపొందించడానికి ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు, ఈ సభను విజయవంతం చేసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి బీసీ సంక్షేమ సంఘం నాయకులను భారీ ఎత్తున తరలించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం హన్మకొండలోని హరిత హోటల్లో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో జాతీయ ఓబీసీ మహాసభ వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బైరీ రవి కృష్ణ గౌడ్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా బీసీ సంఘాలుగా తాము చేసిన మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేయడానికి ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని, ఇదే సమయంలో కులగణనకు సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించి..2026లోనే కులగణనను పూర్తి చేయాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు జనాభా దామాషా ప్రకారం సబ్ కోటా కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసి..కులగణన ఆధారంగా జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను పెంచుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వాలకే కల్పించాలని రవి కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వలన విద్యా, ఉద్యోగాలలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని దీనిని సరిదిద్దే భాద్యత ప్రభుత్వాలు తీసుకోవాలన్నారు. సామాజిక రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి విధించి..బీసీలపై క్రిమిలేయర్ విధించి..బీసీ రిజర్వేషన్లకు గండి కొడుతున్న ప్రభుత్వాలు..అగ్రవర్ణ పేదల పేరుతో రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎలాంటి కమిషన్ సిఫార్సులు లేకుండా..రాత్రికి రాత్రే 48 గంటల్లోగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకువచ్చి..బీసీ రిజర్వేషన్లను మాత్రం జనాభా దామాషా ప్రకారం పెంచడానికి 9వ షెడ్యూల్లో మాత్రం చేర్చడం లేదని ఆయన మండిపడ్డారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వలన బీసీలకు రావాల్సిన ఉద్యోగాలను 10 శాతం ఉన్న అగ్రవర్ణాల వారు 50 శాతం తన్నుకు పోతున్నారని, 56 శాతం పైగా ఉన్న బీసీలకు కేవలం 20 శాతం కూడా దక్కడం లేదన్నారు. ఈ దేశం ఎవరిది..? ఉత్పత్తి ఎవరిది..? సంపద ఎవరిది అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ దేశంలో సగ భాగానికి పైగా ఉన్న బీసీలు సంపద సృష్టిస్తే..అర శాతం కూడా లేని అగ్రవర్ణాలు అధికారంలో ఉండి ఆ సంపదను దోచుకుంటున్నారన్నారు. ఈ దేశం మనది..ఈ దేశ సంపద మనది..ఈ దేశానికి మన శ్రమ ద్వారా సకల ఉత్పత్తులు చేసేది బీసీలే అనేది జగమెరిగిన సత్యం అని అన్నారు. 60 శాతం ఉన్న మనం రాత్రనకా, పగలనకా ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని..రక్తాన్ని చెమటగా మార్చి..ఈ దేశాన్ని బతికిస్తుంటే..పిడికెడు శాతం లేని వాళ్ళు సర్వ సంపదను..మన శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్, ఐటీ, సినిమా, పరిశ్రమలు, కాంట్రాక్టులు అగ్రవర్ణాలకైతే..బీసీలకు ఏమో సంక్షేమ పథకాలు..సబ్సిడీలు..రాయితీలు ఇస్తూ..బీసీలను మత్తులో ఉంచుతూ మోసం చేస్తున్నారన్నారు. ఇకపై అగ్రవర్ణాల కుట్రలను సాగనివ్వమని..గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ ద్వారా..ఓటు మాదే..సీటు మాదే..ఢిల్లీ పీఠం మాదే అనే నినాదంతో ముందుకు వెళ్లనున్నట్లు రవి కృష్ణ గౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, జిల్లా నాయకులు కాసగోని అశోక్, పాండవుల సురేందర్, తేళ్ల కిషోర్, కోలా ప్రతాప్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, తంగళ్లపెల్లి రమేష్, బింగి నాగరాజు, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం పద్మజా దేవి, బీసీ జిల్లా మహిళా నాయకురాల్లు తంగళ్ళపల్లి అరుణ, బూర్గుల ప్రమదా దేవి, తేళ్ల సుగుణ, కొల్లూరి మానస, కాన్ రాజ్ స్వరూప, బొల్లు లలిత, సూత్రపు కవిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్

**రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి.**
**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.**




**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 25( పీపుల్స్ న్యూస్):**ఈ నెల 27న నిర్వహించనున్న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ స్క్రీనింగ్ రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈ నెల 27వ తేదిన జరుగనున్న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ పరీక్షలు నిర్వహణపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని, 26 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు.అలాగే లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్ష జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రంలో వ్రాత, ప్రాక్టీకల్ పరీక్షలు అదే రోజు ఉదయం 10.00 AM to 1.00 PM, సాయంత్రం 2.00 PM to 5.00 PMనిర్వహిస్తున్నట్లు తెలిపారు. 80 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పరీక్ష నిర్వహణలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.ప్రశ్న, జవాబు పత్రాలను పోలీస్ భద్రత నడుమ తరలించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు.మంచినీరు సరఫరా చేయాలని, మున్సిపల్, అధికారులు పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని ఆదేశించారు.సిబ్బంది, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించాలని తెలిపారు. తనిఖీ చేసే అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, ఎఓ ములుగు, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపరింటెండెంట్ శివకుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు ఉద్యానవన పంటల్లో జాగ్రత్తలు పాటించాలి

**ములుగు జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు**



**ములుగు జిల్లా ప్రతినిధి జులై 25 (పీపుల్స్ న్యూస్):**
ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు ఉద్యానవన పంటల్లో తగు జాగ్రత్తలు పాటిం చాలి అని ములుగు జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు అన్నారు. శుక్రవారం ములుగు మండలంలోని అబ్బాపూర్ జాకారం గ్రామాలలో ఉద్యానవన శాఖ అధికారి డి సంజీవరావు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
జులై మాసంలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు.ప్రస్తుతం జిల్లాలో ఆయిల్ ఫామ్, మామిడి, జామ, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, అరటి, బొప్పాయి, పసుపు,కూరగాయల్లో కాకర, సొరకాయ,బోడ కాకర, బెండ, వంకాయ, టమాట, గోరు చిక్కుడు మొదలైన పంటలు సాగులో ఉన్నాయి అని అన్నారు.ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు వివిధ ఉద్యాన పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు బొప్పాయి, అరటి, మామిడి, జామ, నిమ్మ తోటలో, నీళ్లు నిలిచినచో చిన్న చిన్న పిల్ల కాలువలు తీసి మురుగునీరును బయటికి పంపాలి అని అన్నారు. ఒకవేళ అధిక వర్షాల వల్ల చెట్టు ప్రక్కలకు వంగినచో చెట్టు మొదట్లో మట్టిని ఎగద్రోసి సపోర్ట్ కర్రలు పెట్టి చెట్లను నిలబెట్టాలి అని తెలిపారు.పసుపు కూరగాయల తోటల్లో కూడా నిలిచిన నీరును బయటికి పంపాలన్నారు. పసుపు పంటల్లో ఎకరానికి 2 క్వింటాళ్ల వేపపిండి , 50 కిలోల యూరియాను జూలై రెండవ పక్షంలో వేసుకోవాలి అని తెలిపారు. ఆకుపచ్చ తెగుళ్లు, వేరు కుళ్ళు తెగుళ్లు, నివారణకై 3 గ్రాముల బ్లైటాక్స్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని పేర్కొన్నారు.వంగ, టమాటా, చిక్కుడు, జాతి కూరగాయలను, తీగజాతి కూరగాయలు విత్తుటకు నాటుటకు అనువైన సమయం అని తెలిపారు.మామిడి తోటలో కొమ్మలను కత్తిరించిన తరువాత బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు నివారణకై, 10 లీటర్ల నీటికి 6 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్ , 30 గ్రాముల కాపరు ఆక్సిక్లోరైడ్ (బ్లైటాక్స్) చొప్పున 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు . జామలో పిండి పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లీటర్ నీటికి 1.5 గ్రాముల ఎసిఫేట్ ను, కాయ తొలుచు పురుగు నివారణకై అరమిల్లీ లీటరు స్పైనోసాడ్ 45 శాతం కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. కొత్తమామిడి తోటల్లో తామర పురుగు నివారణకు లీటర్ నీటికి 1.5 మిల్లీలీటర్ల ఫ్రిప్రోనీల్ కలిపి పిచికారి చేయాలని పేర్కొన్నారు.
జామ , మామిడిలో కొమ్మల కత్తిరింపు తర్వాత తోట వయస్సులో బట్టి సిఫారసు చేసిన ఎరువులను పురుగు, తెగుళ్ల మందులను వాడాలి అని అన్నారు. అరటి , బొప్పాయి తోటల్లో సిఫారసు మేరకై ఎరువులు వాడాలి అని తెలిపారు. ఆయిల్ ఫామ్ తోటల్లో నిలిచిన నీరు చిన్న కాలువల ద్వారా బయటికి పంపే ఏర్పాట్లు చేయాలి. 3 సంవత్సరముల లోపు వయస్సు గల చెట్ల మొదట్లో మగపూత, ఆడపూతను, ఆట్లేషన్ పరికరంతో తీసివేయాలి. వర్షాలు తగ్గిన తర్వాత 3వ సంవత్సరం నుండి 4 సంవత్సరాల వయస్సు గల ఆయిల్ ఫామ్ తోటల్లో పరపరాగా సంపర్కమునకు ఉపయోగపడే ఏవిల్స్ పురుగులను వదలాలి అని అన్నారు. ఆయిల్ ఫామ్ తోటల్లో డ్రిప్ ద్వారానే నీటిలో కరిగే ఎరువులను చెట్టు వయస్సును బట్టి సిఫారసు చేసిన మోతాదులో వాడాలి అని తెలిపారు. పూర్తి సలహాలు సూచనలకు సమీప ఉద్యాన అధికారులైన జే శ్రీకాంత్ ములుగు డివిజన్, 7780132284, ఎటునాగారం డివిజన్ ఉద్యాన అధికారి అయిన కే లావణ్య 7702383263 లను సంప్రదించాలని సంజీవరావు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఆటపాటలతో విద్యను బోధించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**






**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 25 (పీపుల్స్ న్యూస్):**జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నూతన సిలబస్ ప్రకారం ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని మల్లంపల్లి అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడి లో తల్లులతో మాట్లాడారు. పిల్లలు ఇక్కడే భోజనం చేస్తున్నారా ,లేదా ఆరా తీశారు. సామ్ పిల్లలు, మ్యామ్ పిల్లల గ్రోత్ ఎలా ఉందని, ఏ ఫుడ్ ఇస్తున్నారు, బాలమృతం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.పిల్లలను ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రానికి పంపాలని సూచించారు. కిచెన్ షెడ్ ను, స్వయంగా తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి చిన్నారులకు ఆట పాటల ద్వారా విద్యను బోధించాలని,వారితో మమేకమై గేయాలు పాడించలన్నారు.అన్ని అంగన్వాడి కేంద్రాలలో నెలవారి సిలబస్ ను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం వేడివేడిగా ఇవ్వాలని సూచించారు. క్రమం తప్పకుండా పిల్లల బరువు, ఎత్తు తూచాలని, బరువు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి సాధారణ బరువు వచ్చేలా చర్యలు తీసుకోవా లని అన్నారు. పిల్లలకు ఇవ్వాల్సిన పోషకాహారంపై తల్లిదండ్రు లకు అవగాహన కల్పించాలని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ టి. రవి, సిడిపిఓ కే. శిరీష, సూపర్వైజర్ ఖమురునిసా బేగం, అంగన్వాడి టీచర్లు మల్లికాంబ, ప్రియాంక, అంగన్వాడి పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో రాజేంద్రనగర్ డిప్యూటి కమిషనర్



**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూలై 25, (పీపుల్స్ న్యూస్ ) :** ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీ అధాకారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. వివరాల ప్రకారం.. హైదరాబాద్లోని రాజేంద్ర నగర్ మునిసిపాలిటీ, సర్కిల్–11, డిప్యూటీ కమిషనర్,జీహెచ్ ఎంసీ ఎఓ కె.రవి కుమార్, తెలంగాణ ఎసీబీ , సిటీ రేంజ్ 1 యూనిట్ చేత రూ. 5,00,000/– డిమాండ్ చేసి, ఫిర్యాదు దారుడి నుండి రూ. 2,00,000/– లంచం తీసుకున్నప్పుడు పట్టుబడ్డాడు. అధికారిక అనుకూలంగా వ్యవహరించినందుకు అంటే “తనిఖీ సమయంలో వంటగదిలో కనుగొనబడిన అవకతవకలకు సంబంధించి హోటల్ ప్రతిష్టను దెబ్బతీయకుండా , సీజ్ చేయకుండా ఉండటానికి,. భవిష్యత్తులో ఫిర్యాదుదారుడి హోటల్ వ్యాపారాన్ని సజావుగా నడిపించడానికి”. నిందితుడు తన ప్రజా విధిని అనుచితంగా నిజాయితీ లేకుండా నిర్వర్తించాడు., లంచం మొత్తాన్ని ఏఓ నుండి అతని వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. రసాయన పరీక్షలో ఎఓ యొక్క రెండు చేతుల వేళ్లు పాజిటివ్గా వచ్చాయి.లంచం మొత్తాన్ని ఏఓ నుండి అతని వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. రసాయన పరీక్షలో ఎఓ యొక్క రెండు చేతుల వేళ్లు పాజిటివ్గా వచ్చాయి.రాజేంద్ర నగర్ సర్కిల్ 2 డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ ను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపుతున్నారు. కేసు దర్యాప్తులో ఉంది ఫోన్ నంబర్ 1064కు కాల్ చేయండి (టోల్ ఫ్రీ నంబర్) ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఎసీబీ యొక్క టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని అభ్యర్థించారు. ఎసీబీ, తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు వాట్సాప్ (9440446106), ఫేస్బుక్(తెలంగాణఏసీబీ), X/గతంలోట్వీటర్(@TelanganaACB) ద్వారా కూడా సంప్రదించవచ్చు. బాధితుడు/ ఫిర్యాదుదారుడి పేరు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## టీటీడీకి రూ.20 లక్షలు భక్తుల విరాళం



**తిరుమల :** తిరుపతికి చెందిన ఎల్వీ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ పీసీ రాయల్ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు .10 లక్షలు విరాళంగా అందించారు. బెంగుళూరుకు చెందిన సుకుమార్ అనే మరో భక్తుడు శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని (స్విమ్స్) పథకానికి రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు.శ్రీవారి దర్శనానికి 18 గంటల సమయంతిరులలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 25 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 25 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 68,838 మంది భక్తులు దర్శించుకోగా 22,212 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారికి భక్తులు మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.49 కోట్లు ఆదాయం వచ్చిందని వివరించారు.

## డ్రైవర్ డెడ్ బాడీ డోర్ డెలివరీ చేసిన కేసులో ఎమ్మెల్సీ అనంతబాబుకు ఏపీ హైకోర్టు ఝలక్



**అమరావతి, జులై, 25:** డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసును పునర్విచారణ చేయాలని రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఈ కేసు పునర్విచారణ చేసుకోవచ్చుని హైకోర్టు స్పష్టతనిచ్చింది. కాగా, ఈ కేసును పునర్విచారణ చేయాలని రాజమండ్రి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిన్న సవాలు చేస్తు ఎమ్మెల్సీ అనంతబాబు పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. అనంతబాబు పిటిషన్ పై ఈ రోజు హైకోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు.. స్టే కు నిరాకరించడంతో ఈ కేసు పునర్విచారణకు అడ్డంకులు తొలగిపోయాయి.ఇలా ఉండగా, ఎమ్మెల్సీ అనంతబాబుకు ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసులో ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. అనంతబాబుకు సహకరించిన వారిపై ఫోకస్ పెట్టింది. 90 రోజుల్లో విచారణ పూర్తి చేసే యోచనలో ఉంది. డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు నిందితుడుగా ఉన్నారు.

## విశాఖ మెట్రో టెండర్లకు శ్రీకారం

### మూడు కారిడార్లలో 46.23 కిలోమీటర్లు



**విశాఖపట్నం:** నగర ప్రజల ప్రతిష్టాత్మకమైన మెట్రో రైలు ప్రాజెక్టు ఎట్టకేలకు గాడిలో పడుతోంది. అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ కొద్దిసేపటి క్రితం మెట్రో నిర్మాణానికి సంబంధించిన టెండర్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొత్తం రూ. 11,498 కోట్ల అంచనా వ్యయంతో మూడు ప్రధాన కారిడార్లలో 46.23 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణానికి ఈ టెండర్లు పెట్టినట్లు అధికారులు తెలిపారు.అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకారం, విశాఖ మెట్రోకు సంబంధించి మొత్తం మూడు కారిడార్లు రూపొందించారు.మొత్తం 42 స్టేషన్లు..ఈ మూడు కారిడార్లలో కలిపి మొత్తం 42 మెట్రో స్టేషన్లను నిర్మించనున్నట్లువెల్లడించింది. ప్రతి స్టేషన్ ఆధునిక సదుపాయాలతో, ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మించనుంది. ఈ మెట్రో ప్రాజెక్టును మూడు ఏళ్లలో పూర్తి చేయడం లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. ఈ దశలో టెండర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.ప్రత్యేక ఆకర్షణ %-% మెట్రోతో పట్టణాభివృద్ధిఈ మెట్రో ప్రాజెక్టు పూర్తయిన తర్వాత విశాఖపట్నం నగరం ట్రాఫిక్ రద్దీ నుండి ఉపశమనం పొందడంతోపాటు, మౌలిక సదుపాయాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటాయని నగర ప్రణాళిక వర్గాలు భావిస్తున్నాయి. మెట్రో రాకతో రియల్ ఎస్టేట్, వ్యాపార కార్యకలాపాలు విస్తృతంగా అభివృద్ధి చెందనున్నాయి

## ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



**అమరావతి:** తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసిం ది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్ము కశ్మీర్‌లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడి ధర్మాసనంవిచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం తెలిపింది. 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది.ఈ పిటిషన్‌ను అనుమతిస్తే మిగతా రాష్ట్రాల నుంచి కూడా డీలిమిటేషన్‌పై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. జమ్ము కశ్మీర్‌పై ప్ర త్యేక దృష్టిసారించారన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. జమ్ము కశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, విపక్షం కాదని చెబుతూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

## సైబర్ నేరాలను నియంత్రించడం కోసం నిరంతర అభ్యాసం, సమన్వయం ఎంతో కీలకం





**టీజీసీఎస్బీ డైరెక్టర్ శిఖా గోయల్.**

**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూలై 25, (పీపుల్స్ న్యూస్ ) :** పెరుగుతున్న సైబర్ నేరాలను నియంత్రించడం కోసం నిరంతర అభ్యాసం, సమన్వయం , వేగవంతమైన చర్యలు ఎంతో కీలకమని టీజీసీఎస్బీ డైరెక్టర్ శిఖా గోయల్ పేర్కొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో , సైబర్ వారియర్లు , టీజీసీఎస్బీ అధికారుల కోసం ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణా సెషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీసీఎస్బీ డైరెక్టర్ శిఖా గోయల్ పాల్గొన్నారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌లో సైబర్ నేరాల దర్యాప్తు , డిజిటల్ ఫోరెన్సిక్స్‌లో తాజా సాధనాలు, సాంకేతికతలు , వ్యూహాలను నేర్పించారు. ఈ శిక్షణలో తెలంగాణ నుండి మొత్తం 25 మంది సైబర్ వారియర్లు , టీజీసీఎస్బీ ప్రధాన కార్యాలయం , సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ల నుండి 15 మంది సిబ్బంది పాల్గొన్నారు. వివిధ సైబర్ క్రైం విభాగాల్లో అసాధారణంగా చేసిన వీరి సేవలకు గాను, వారిని ప్రశంసా పత్రం రివార్డ్ రోల్ ద్వారా సన్మానించారు. వీరు కనబర్చిన ప్రతిభ విభాగాలు ఎన్సీఆర్పీ ఫిర్యాదుల పరిష్కారం, రీఫండ్ ఆర్డర్లు, అవగాహన కార్యక్రమాలు, పీటీ వారెంట్ అమలు, స్టేటస్ కాల్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు అధికారులు , సైబర్ వారియర్లు తాజా టూల్స్ , సాంకేతికతలను వినియోగించాలన్నారు. రాష్ట్రంలో సైబర్ నేరాల ఉద్ధృతి తగ్గినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి అని తెలిపారు. 2025 తొలిర్ధంలో 2024 తో పోల్చితే రాష్ట్రంలో సైబర్ నేరాలు 16% తగ్గాయన్నారు. దేశవ్యాప్తంగా 37% పెరిగాయి. టీజీసీఎస్బీ రాష్ట్రంలోని అన్ని సీపీ / ఎస్‌పీల లక్ష్యబద్ధ చర్యల ఫలితంగా ఈ తగ్గుదల సాధ్యమైందని ఆమె పేర్కొన్నారు.ఈ సంవత్సరంలో బాధితులు రూ. 726 కోట్లు నష్టపోయారు, వాటిలో ?105 కోట్లు పీఓహెచ్ , ?102 కోట్లు రీఫండ్, 1657 సిమ్‌లు, 7178 ఐఎంఈఐ లు 565 యుఆర్ఎల్ లు బ్లాక్ చేయడంవంటి ముఖ్యమైన చర్యలు చేపట్టినట్లు ఆమె వివరించారు. లక్ష్యబద్ధమైన అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. టీజీసీఎస్బీ, ఫ్రంట్‌లైన్ అధికారులకు శక్తి కల్పిస్తూ . డిజిటల్ ప్రపంచంలో పౌరుల భద్రతను నిర్ధారించడంలో తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

## కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డ్రోన్ మిసైల్ ప్రయోగంపై సీఎం చంద్రబాబు హర్షాతిరేకాలు

**అమరావతి, జులై, 25:** కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డీఆర్‌డీఓ డ్రోన్ ద్వారా మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదపడటం ఆంధ్రప్రదేశ్ కు గర్వంగా ఉందని చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ లో -లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణిపరీక్ష విజయవంతం చేసిన శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు అభినందనలు తెలిపారు. మన దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని చంద్రబాబు అభివర్ణించారు.3 విజయం ఆత్మనిర్భర్ భారత్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చంద్రబాబు అన్నారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ట్వీట్ కు ప్రతిస్పందనగా చంద్రబాబు ఈ సందేశమిచ్చారు.ఇలా ఉండగా, భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ (డీఆర్‌డీఓ) మరో విజయాన్ని అందుకుంది. డ్రోన్ ద్వారా ప్రిసిషన్ గైడెడ్ మిసైల్-



వీ3ని (యూఎల్‌పీజీఎమ్) విజయవంతంగా ప్రయోగించింది. కర్నూల్‌లోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్‌లో ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ ప్రయోగంలో డీఆర్‌డీఓతో పాటు రక్షణ రంగానికి చెందిన పలు సంస్థలు పాల్గొన్నాయి. పరీక్ష విజయవంతం కావడంపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. స్వదేశీ రక్షణ రంగ సామర్థ్యాల అభివృద్ధికి ఈ ప్రయోగం గొప్ప ప్రోత్సాహకమని వ్యాఖ్యానించారు.ఇలాఉండగా, టాలీవుడ్ నటుడు నారా రోహిత్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు చంద్రబాబు. ఆరోగ్యం, ఆనందంతో కూడిన విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.అటు, టాలీవుడ్ నటులు కైకాల సత్యనారాయణ జయంతి సందర్భంగా కైకాలను గుర్తు చేసుకున్నారు చంద్రబాబు. 'సుమారు 800 చలన చిత్రాలలో వైవిధ్యమైన పాత్రలను పోషించి సినీ అభిమానులను ఆరు దశాబ్దాల పాటు మెప్పించిన పరిపూర్ణ నటులు, తెలుగుదేశం పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యులు కైకాల సత్యనారాయణగారి జయంతి సందర్భంగా ఆయన కళాసేవను, ప్రజాసేవను స్మరించుకుందాం.' అని తన ఎక్స్ ఖాతాలో చంద్రబాబు పోస్ట్ చేశారు

## రెయిన్ అలర్ట్ అత్యవసర పరిస్థితుల్లో ఈ టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయండి

**అమరావతి:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత వాతావరణ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, సిబ్బందితో ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. వాయుగుండం పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాలను తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, జార?ండ్ వైపుగా ఇది కదలే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.ప్రజలకు హైఅలర్ట్ కోస్తాంధ్రలో ఆదివారం వరకు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు



వర్షాలు కురవచ్చని చెబుతున్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని, తీరం వెంబడి గంటకు 40-60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తీరాల్లో అలలు 2.9 నుంచి 3.6 మీటర్ల ఎత్తులో ఎగసిపడే అవకాశం ఉందని చెబుతున్నారు. సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు.అత్యవసర చర్యలపై అధికారులకు సూచనలువర్షాలు, ఫ్లాష్ ఫ్లడ్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రమాద హాట్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయంతో గండ్లు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి మంత్రి స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. ప్రజలు అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ 112, 1070,18004250101నంబర్లకు కాల్ చేయవచ్చని తెలిపారు.

## అప్పు తిరిగి ఇవ్వమన్నందుకు ఇంత దారుణమా ఏకంగా 10 మందితో కలిసి

**నంద్యాల:** పట్టణానికి చెందిన పరుచూరి అశోక్ అనే వ్యక్తిని పథకం ప్రకారం పాణ్యం శివారులోని5 ఓ సోడ షాపు పిలిపించి కత్తులతో పొడిచి చంపిన ఘటనలో పోలీసులు పది మంది నిందితులను అరెస్టు చేసి వారి నుంచి కత్తులు, సుత్తె, రాడ్, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. నిందితుల్లో నలుగురు మైనర్లు కూడా ఉన్నట్టు సిఐ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. హత్యకు అర్థికలావాదేవిలే కారణంగా పోలీసులు తేల్చారు. పోలీసుల కథనం ప్రకారం.. నంద్యాల పట్టణానికి చెందిన పరుచూరి అశోక్ అనే వ్యక్తి ఓ ప్రయివేటు ఆసుపత్రిలో క్యాంటిన్ నడుపుకుంటూ జీవనం సాగిస్తూన్నాడు. మృతుడు అశోక్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు పట్టణంలోని బోమ్మలసత్రంలో ఓ ప్రయివేటు అపార్ట్మెంట్‌లో నివాసం ఉండేవారు. ఆసుపత్రిలో క్యాంటిన్‌తో పాటు వీళ్లు వడ్డీకు డబ్బులు కూడా అప్పుగా ఇచ్చేవారు.ఈ క్రమంలో గతంలో తన వద్ద క్యాంటిన్‌లో పని చేసిన సుబ్బయ్య అనే వ్యక్తి రూ. 48 లక్షలు అప్పుగా వడ్డీకి ఇచ్చాడు. ఇచ్చిన డబ్బులలో 26 లక్షలు



చెల్లించిన సుబ్బయ్య ఇంకా మిగిలిన రూ. 22 లక్షలు డబ్బుల విషయంపై కొన్ని రోజులుగా ఇద్దరు మధ్య మనస్పర్ధలు మొదలయ్యాయి. గత వారం రోజుల క్రితం సుబ్బయ్య ఇంటి వద్దకు వెళ్ళి మృతుడు అశోక్ డబ్బు విషయంపై నిలదీశాడు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న సుబ్బయ్య అతని కుమారుడు సురేష్ ఎలాగైన అశోక్‌ను అంతమెందించాలని నిర్ణయించుకున్నారు.ఈ నేపథ్యంలో అదివారం డబ్బుల విషయం మాట్లాడటానికి పాణ్యం శివారులో గల తన సోడా షాపు రావాలని సుబ్బయ్య అశోక్ సమాచారం ఇచ్చాడు. అశోక్ ఒంటరిగా తన కారులో సుబ్బయ్య సోడ షాపు వద్దకు వెళ్ళాడు. ముందే అనుకున్న పథకం ప్రకారం సుబ్బయ్య అతని కుమారుడు సురేష్, స్నేహితుడు రమేష్‌తో పాటు మరో ఏడు మంది కలిసి అశోక్‌పై మూకుమ్మడి దాడికి దిగారు. హత్య విషయం తెలుసుకున్న నంద్యాల ఎఎస్పీ మందా జావళి,పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్ర నాథ్ రెడ్డి ఘటనపై దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్ట్ మార్టం నిర్వహించారు.పోలీసుల విచారణలో హత్య ఘటనపై విస్తూపోయే నిజాలు బయటపడ్డాయి. మృతుడు ఆశోక్ పై పదుల సంఖ్యల కేసులు ఉన్నట్లు గుర్తించారు. అంతే కాకుండా హత్య జరిగింది ఓ బెల్ట్ షాప్‌లో, అ బెల్ట్ షాపు గత కొన్ని నెలలుగా నడుస్తూన్న పోలీసులు చూసిచూడనట్లు వ్యవహరించడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# మాల్దీవులకు చేరుకున్న ప్రధాని మోదీ ఘన స్వాగతం పలికిన అధ్యక్షుడు

ఢిల్లీ :రెండు రోజుల యునైటెడ్ కింగ్‌డమ్ పర్యటన ముగించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, శుక్రవారం మాల్దీవుల రాజధాని మాలేలో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు, విదేశాంగ మంత్రి, రక్షణ మంత్రి, ఆర్థిక మంత్రి, హోంల్యాండ్ సెక్యూరిటీ మంత్రి వంటి ఉన్నతాధి కారులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాలే నగరం భారత జాతీయ పతాకాలు, రంగురంగుల బ్యానర్లు, భారీ పోస్టర్లతో ఆకర్షణీయంగా మారింది. ఉత్సా హభరితంగా స్వాగతంమోదీ రాక సందర్భంగా మాలేలోని రిపబ్లిక్ స్క్వేర్, ప్రధాన రహదారులు, అంతర్జాతీయ విమానా శయం నుంచి వచ్చే మార్గాలు అందంగా సిద్ధం చేశారు. భారత సంతతికి చెందిన ఎందరో విమానాశ్రయం సమీపంలో రహ దారుల వెంబడి త్రివర్ణ పతాకాలను ఊపుతూ, నినాదాలతో మో దీకి ఉత్సాహభరితంగా స్వాగతం పలికారు. ఈ దృశ్యం భారత్-మాల్దీవుల స్నేహబంధానికి, రాజకీయ, ప్రజా స్థాయి సౌహార్దానికి ప్రతీకగా నిలిచింది. చారిత్రాత్మక సందర్భంఅధ్యక్షుడు ముయిజ్జు ఆహ్వానం మేరకు, జూలై 26న



మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొ ననున్నారు. ముయిజ్జు అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వా త, ఏ విదేశీ దేశాధినేత, ప్రభుత్వాధినేత కానీ మాల్దీవులను సంద ర్శించడం ఇదే మొదటిసారి. మోదీ ప్రధానమంత్రిగా మా ల్దీవులకు ఇది మూడో పర్యటన. ఈ సందర్భంగా భారత్-మాల్దీవుల మధ్య 60 ఏళ్ల దౌత్య సంబంధాల చరిత్ర కొన సాగుతోంది. రాజకీయ, ఆర్థిక సహకారంపై చర్చలుజులై 25-26 తేదీల్లో జరిగే ఈ పర్యటనలో మోదీ, అధ్యక్షుడు ముయిజ్జుతో సమగ్ర చర్చలు జరపనున్నారు. భారత్ సహకారంతో మాల్దీవుల్లో నిర్మితమవుతున్న అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ పర్యటన భారత్-మాల్దీవుల సంబం ధాలకు కీలకమైనదిగా భావిస్తున్నారు. గతంలో ముయిజ్జు పాలనలో రెండు దేశాల మధ్య సంబంధాలు కొంత హాట్ టాపిక్?గా మారిన నేపథ్యంలో ఈ సందర్శన వారికి కొత్త అవకా శాలను అందించ నుంది. హిందూ మహాసముద్రంలో శాంతి, స్థిరత్వంతన పర్యట నకు ముందు, మోదీ ఒక ప్రకటనలో ఇలా తెలిపారు. మాల్దీ వులతో మన దౌత్య సంబంధాలు ఆరు దశాబ్దాలు పూర్తి చేసు కున్న ఈ సందర్భంలో, అధ్యక్షుడు ముయిజ్జు, ఇతర రాజకీయ నాయకులతో సమావేశమై, సమగ్ర ఆర్థిక, సముద్ర భద్రతా భాగ స్వామ్యం కోసం మా ఉమ్మడి దృష్టిని ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతి, సంపద, స్థిరత్వం కోసం మా సహకారాన్ని మరింత భావిస్తున్నట్లు చెప్పారు. దీంతో ఈ పర్య టన భారత్-మాల్దీవుల మధ్య స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేయనుంది.

# ఆయుష్మాన్ కార్డుతో సంవత్సరంలో ఎన్ని సార్లు చికిత్స పొందవచ్చు




ఢిల్లీ : ఆరోగ్యం మన జీవితంలో చాలా కీలకం. అనారోగ్యంతో ఆసుపత్రి చుట్టూ తిరగాల్సి వచ్చినప్పుడు ఖర్చులు భారీగా ఉంటాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఓ చిన్న చికిత్సైనా వేలల్లో ఖర్చవుతుంది. ఆపరేషన్ అయితే లక్షల్లో కూడా అయిపోవచ్చు. అందుకే చాలామంది ఆరోగ్య బీమా తీసుకుంటున్నారు. ఇది ఒక్కోసారి ఎంతో ఉపశమనంగా ఉంటుంది. కానీ, ప్రతి ఒక్కరికీ బీమా ప్రీమియం కట్టే స్థోమత ఉండదు. ముఖ్యంగా పేద కుటుంబాలకు ఇది చాలా కష్టం.అలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం 2018లో ఆయుష్మాన్ భారత్ యోజనను ప్రారంభించింది. ఈ పథకంలో ఎంపికైన కుటుంబాలకు ఆయుష్మాన్ ఆరోగ్య కార్డు ఇస్తారు. దీని ద్వారా వారు సంవత్సరం మొత్తం రూ. 5 లక్షల వరకు ఉచితంగా చికిత్స పొందవచ్చు. అయితే, చాలా మందికి ఈ కార్డు ద్వారా సంవత్సరంలో ఎన్ని సార్లు చికిత్స పొందవచ్చు? అనే సందేహం ఉంటుంది. అయితే, అలాంటి వారు ఈ ముఖ్య విషయం తెలుసుకోవడం మంచిది.ఆయుష్మాన్ భారత్ యోజనలో జాబితా చేయబడిన ఏదైనా ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్ కార్డు కింద చికిత్స పొందవచ్చు. ఒక సంవత్సరంలో ఎన్నిసార్లు చికిత్స పొందవచ్చనే దానిపై ఎటువంటి నిర్ణీత పరిమితి లేదు. రూ. 5 లక్షల పరిమితి దాటే వరకు మీరు ఎన్నిసార్లు అయినా చికిత్స సౌకర్యాన్ని పొందుతారు. అంటే మీరు ఎన్నిసార్లు కావాలంటే అన్నిసార్లు చికిత్స పొందవచ్చు. కానీ, మీ అన్ని చికిత్సల ఖర్చు 5 లక్షల లోపు ఉండటం ముఖ్యం. ఎందుకంటే పరిమితి దాటితే ఆ తర్వాత మీరు చికిత్స సౌకర్యాన్ని పొందలేరు. కాబట్టి, ఆరోగ్య బీమా కార్డు ఉపయోగించుకునేటప్పుడు ఖర్చును గమనిస్తూ జాగ్రత్తగా ఉపయోగించుకోవా

# మాజీ ఉపరాష్ట్రపతికి టైప్ 8 బంగళా కేటాయించిన కేంద్రం అసలు ఇదేంటంటే

ఢిల్లీ :ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకున్న సీనియర్ నేత జగదీప్ ధన్‌ఖడ్‌కు కేంద్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లో భాగంగా టైప్ 8 ప్రభుత్వ నివాస బంగళాను కేటాయించింది. ల్యూటియన్స్ ఢిల్లీ ప్రాంతంలో ఉండే టైప్-8 భవనాలు మాజీ ప్రధాని, మాజీ రాష్ట్రపతుల కోసం ఉద్దేశించినవి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నివాస భవనాల కేటాయింపునకు సంబంధించి ప్రభుత్వ నియమాలపై అనేక మందిలో పలు సందేహాలు వ్యక్తమవు తున్నాయి. మరి ఇందుకు సంబంధించిన రూల్స్ ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం.అత్యున్నత స్థాయి ప్రభుత్వ నివాస బంగళాలను టైప్ 8గా వర్గీకరించారు. హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఈ కేటగిరీ భవనాలనే కేటాయించారు. మాజీ రాష్ట్రపతి, మాజీ ప్రధానులకు కూడా ఇవే భవనాలను ఇస్తారు. మాజీ రాష్ట్రపతులు ఈ భవనాల్లో తాము జీవించినంతకాలం ఉండేందుకు అనుమతి ఉంది. ఈ మేరకు ప్రెసిడెంట్ (ఫెసిలిటీస్) రూల్స్-1962లో ప్రత్యేక నిబంధనలను చేర్చారు. పదవి నుంచి దిగిపోయిన వెంటనే మాజీ రాష్ట్రపతికి ఈ భవనాన్ని కేటాయిస్తారు. రాష్ట్రపతి పదవికి ఉన్న ప్రాముఖ్యత, హోదా, భద్రతావసరాల రీత్యా మాజీ రాష్ట్రపతులకు ఈ బంగళాల్లో జీవితకాలం పాటు ఉండేందుకు



అనుమతినిచ్చారు. ఇక ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థకు అధినేత అయిన ప్రధానికి కూడా రిటైర్మెంట్ తరువాత టైప్ 8 భవనాన్ని కేటాయిస్తారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ కమాండోలతో జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తారు. మాజీ ప్రధానికి కూడా తన జీవితకాలమంతా టైప్ 8 భవనంలో నివసించేందుకు అనుమతి ఉంది. అయితే, మాజీ ఉపరాష్ట్రపతులకు శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ నివాస భవనాలు కేటాయించే నిబంధనలు ఏవీ ప్రస్తుతం లేవు. కానీ, జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించినప్పుడు, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చినప్పుడు మాజీ ఉపరాష్ట్రపతులకు టైప్-8 భవనం కేటాయించే అవకాశం ఉంది. ఈ భవనాన్ని ప్రభుత్వ సూచనల మేరకు ఖాళీ చేయకపోతే మార్కెట్ రేటు ప్రకారం అద్దె చెల్లించాల్సి ఉంటుంది. మాజీ గవర్నర్లు, మాజీ ముఖ్యమంత్రులకు శాశ్వత ప్రాతిపదిక ప్రభుత్వ భవనాలను కేటాయించరు. అయితే, ప్రత్యేక సందర్భాల్లో వారికి టైప్ 6 లేదా టైప్ 7 భవనాన్ని కేటాయించే అవకాశం ఉంది. ఈ విషయంలో తుది నిర్ణయం ప్రభుత్వానిదే. ఇక పదవికి రాజీనామా చేసిన తరువాత నెల రోజుల్లోపు ఎంపీలు, మంత్రులు తమకు కేటాయించిన ప్రభుత్వ భవనాలను ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఆ తరువాత అధికారులు వారికి నోటీసులు ఇచ్చిన మూడు రోజులకు బలవంతంగా ఖాళీ చేయించే అవకాశం కూడా ఉంది.

# కుప్పకూలిన పాఠశాల భవనం నలుగురు మృతి

రాజస్థాన్ : రాజస్థాన్ లోని ఝులావర్ లో విషాద ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఉన్నత ప్రాథమిక పాఠశాల భవనం పైకప్పు కూలి విద్యార్థులపై పడటంతో.. నలుగురు మృతి చెందారు. మరో 20మంది చిన్నారులకు గాయాలు కావడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతుండగా.. శిథిలాల కింద చిక్కుకున్న విద్యార్థుల్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థానిక నివాసితులు, పోలీసులు, అధికారులు సహాయక చర్యల్ని వేగవంతం చేశారు. శిథిలాల కింద పలువురు విద్యార్థులు చిక్కుకోగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# సీఎం స్టాలిన్‌కు ఆంజియోగ్రామ్ ఆస్పత్రిలోనే మరో రెండు రోజులు

చెన్నై: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌కు ఆంజియోగ్రామ్ పరీక్షలు నిర్వహించారు. అందులో గుండె పనితీరుకు సంబంధించిన ఫలితాలు అన్నీ సవ్యంగా ఉన్నట్లు అపోలో ఆసుపత్రియాజమాన్యం ప్రకటించింది. ఈ నెల 21న స్టాలిన్ వాకింగ్ చేస్తున్నప్పుడు స్వల్ప అస్వస్థతకు గురై అపోలో ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఇక్కడ రెండు రోజులపాటు వైద్యని పుణులు ఆయనకు పలు పరీక్షలు జరిపారు. వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్న స్టాలిన్ రెండు రోజులుగా ఆస్పత్రి నుంచే వివిధ జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహి స్తున్నారు.పథకాల అమలుపై సమీక్షలు కూడా జరిపారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం సీనియర్ మంత్రి దురై మురుగన్ అపోలో ఆస్పత్రికి వెళ్ళి స్టాలిన్ పరామర్శించి, ఆరోగ్యపరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి వెలుపల దురైమురుగన్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి స్టాలిన్ కులాసాగా ఉన్నారని, ఆంజియో గ్రామ్ పరీక్ష కూడా జరిగిందని, వాటి ఫలితాలు సంతృప్తికరంగానే ఉన్నాయని వైద్యనిపుణులు చెప్పారన్నారు.సీఎం స్టాలిన్‌ను



ఎప్పుడు డిశ్చార్జ్ చేయాలనే విషయమై ఆస్పత్రి వైద్యులే నిర్ణయం తీసుకుంటారని, తనకు తెలిసినంతవరకు ఆయన రెండు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందన్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోగ్య పరిస్థితులు గురించి అపోలో యాజమా న్యం ఓ ప్రకటన కూడా విడుదల చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి స్టాలిన్ వాకింగ్‌కు వెళుతుండగా తలతిరుగు తున్నట్లు అనిపించడంతో అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారని, ఆయనకు మూడు రోజులుగా అన్ని రకాల వైద్యపరీక్షలు జరిపామని అపోలో వైద్యసేవల విభాగం డైరెక్టర్ డాక్టర్ అనిల్ పేర్కొన్నారు.ఆస్పత్రిలోని హృద్రోగ శస్త్రచికిత్సా నిపుణుడు డాక్టర్ జి.సెంగొట్టువేలు నాయకత్వంలోని వైద్యనిపుణుల కమిటీ సలహా మేరకు గురువారం ఉదయం ఆంజియోగ్రామ్ పరీక్షలు జరిపినట్లు తెలిపారు. వాటి ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని, ప్రస్తుతం ముఖ్యమంత్రి స్టాలిన్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని, రెండు రోజుల తర్వాత ఆయన యథావిధిగా తన విధులను చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.సీఎం త్వరగా కోలుకోవాలి: టీవీకే నేత విజయ్‌చెన్నై: ముఖ్యమంత్రి స్టాలిన్ త్వరగా కోలుకోవాలని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ పేజీలో... 'తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ త్వరగా కోలుకుని తన విధులు తిరిగి ప్రారంభించాలి' అంటూ ఆయన పోస్ట్ చేశారు.

# వర్షాలకు తెగిన రోడ్డు మానవ వంతెన ద్వారా నీటిని దాటిన స్కూల్ విద్యార్థులు

చండీగఢ్: భారీ వర్షాలకు రోడ్డు తెగిపోయింది. రోడ్డుకు ఒకవైపు స్కూల్ విద్యార్థులు చిక్కుకున్నారు. నడుం లోతులో పారుతున్న వరద నీటిలో ఇద్దరు వ్యక్తులు మానవ వంతెన గా ఏర్పడ్డారు. దీంతో స్కూల్ విద్యార్థులు వారి మీదుగా నీటి ప్రవాహాన్ని దాటి వెళ్లారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పంజాబ్‌లోని మోగా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భారీ వర్షాలకు మల్లెయన్, రసూల్‌పూర్ గ్రామాలను కలిపే రోడ్డు కొట్టుకుపోయింది. ఐదు అడుగుల మేర ఏర్పడిన గ్యాప్‌లో వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. కాగా, స్కూల్‌కు వెళ్లిన విద్యార్థులను వర్షం కారణంగా ఇంటికి పంపివేశారు. అయితే రెండు గ్రామాల మధ్య ఉన్న రోడ్డు తెగిపోవడంతో సుమారు 35 మంది విద్యార్థులు చిక్కుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పేరెంట్స్, బంధువులు అక్కడకు చేరుకున్నారు. స్కూల్ పిల్లలకు సహాయం చేసేందుకు కొందరు వ్యక్తులు ముందుకు వచ్చారు. సుఖ్‌బిందర్ సింగ్, గగన్‌దీప్ సింగ్ కలిసి నడుం లోతున్న వరద నీటిలో మానవ వంతెనగా ఏర్పడ్డారు. దీంతో స్కూల్ విద్యార్థులు వారి మీదుగా ఆ నీటి ప్రవాహాన్ని దాటి వెళ్లారు. మరోవైపు రెండు గ్రామాలను కలిపే ఈ రోడ్డు మరమ్మతు కోసం లూథియానా జిల్లా యంత్రాంగం, రసూల్‌పూర్ గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టలేదని మల్లెయన్ పంచాయతీ సభ్యుడు, ఆ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇద్దరు వ్యక్తులు మానవ వంతెనగా ఏర్పడగా స్కూల్ విద్యార్థులు వారి మీదుగా వరద నీటి ప్రవాహాన్ని దాటిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# మనకు హైబ్రిడ్ వారియర్స్ అవసరం

ఢిల్లీ :ఆపరేషన్ సిందూర్‌పై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుందన్నారు. దేశ సైనిక సంసిద్ధత విషయంలో మన సన్నద్ధత స్థాయి చాలా ఎక్కువగా ఉండాలన్నారు. మనం 24 గంటలు.. 365 రోజులు సిద్ధంగా ఉండేలా సన్నాహాలు ఉండాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన రక్షణ సద స్సులో సీడీఎస్ జనరల్ చౌహాన్ మాట్లాడారు. యుద్ధ పరిస్థితుల్లో భవిష్యత్‌లో ఒక సైనికుడు సమాచారం, సాంకేతికతతో పాటు యోధుడిలాంటి పోరాట నైపుణ్యాలను కలిగి ఉండాలని పేర్కొ న్నారు. సైన్యం 'శాస్త్ర' (యుద్ధం), శాస్త్ర' (నాలెడ్జ్) రెండింటినీ నేర్చుకోవడం అవసరమన్నారు. మారుతున్న ఆధునిక యుద్ధ వ్యూహాలపై సైతం ఆయన స్పందించారునేటి యుద్ధాలు సంప్రదాయ సరిహద్దులకే పరిమితం కాదని.. సాంకేతికంగా చాలా సంక్లిష్టంగా మారాయన్నారు. దీన్ని మూడో సైనిక విప్ల వంగా అభివర్ణించారు. నేటి యుద్ధం ఇకపై తుపాకులు, ట్యాం కులకే పరిమితం కాదని అన్నారు. మూడు స్థాయిల యుద్ధాల్లో



ప్రావీణ్యం అవసరం పేర్కొన్నారు. భూమి, నీరు, గాలితో పాటు సైబర్ వంటి కొత్త యుద్ధ భూమిలో సమర్థవంతంగా ఉండాలన్నారు. డ్రోన్, సైబర్, నరేటివ్ వార్, కంజెక్టివ్ వార్ ఫేర్, అంతరిక్షంతో అనుసంధానమైన యుగంగా పేర్కొన్నారు. 'కన్వర్జెన్స్ వార్‌ఫేర్'పై స్పందిస్తూ.. కన్వర్జెన్స్ వార్‌ఫేర్ అనే పదాన్ని ఉపయోగిస్తూ.. నేడు కైనటిక్, నాన్-కైనటిక్ (సాంప్రదాయ-డిజిటల్) యుద్ధాలు ఒకదానితో ఒకటి విలీనం అవుతున్నాయని అన్నారు. మొదటి, రెండవతరం యుద్ధాలు.. నేడు మూడో తరం సైబర్, ఏఐ ఆధారిత యుద్ధాలతో విలీనమయ్యాయన్నారు.'హైబ్రిడ్ వారియర్' భావన భవిష్యత్తులో మనకు సరిహద్దులో పోరాడగల, ఎడారిలో వ్యూహాన్ని రూపొందించగల, నగరాల్లో తిరుగుబాటు నిరోధక కార్యక లాపాలను నిర్వహించగల, డ్రోన్‌లను అడ్డుకునేలా, సైబర్ దాడు లకు ప్రతిస్పందించగల 'హైబ్రిడ్ వారియర్' అవసరమని సీడీఎస్ అన్నారు. ఇప్పుడు మనకు మూడు రకాల యోధులు అవసరమని జనరల్ చౌహాన్ తెలిపారు. టెక్ వారియర్స్, ఇన్ఫో వారియర్స్, స్కాలర్ వారియర్స్ అవసరమన్నారు. రాబోయే యుద్ధాల్లో ఈ మూడు రకాల పాత్రల్లో పని చేసే నైపుణం ఉండడం తప్ప నిసరని ఇది ఆధునిక యుద్ధానికి కొత్త నిర్వచనంగా పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.

ఢిల్లీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు శుభవార్త చెప్పింది. సంవత్సరంలో 30 రోజులు అదనంగా సెలవులు తీసుకోవచ్చని చెప్పింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి డాక్ట జితేంద్ర సింగ్ రాజ్యసభలో ప్రకటించారు. ఉద్యోగులు ఆయా సెలవులను తమ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకోవచ్చన్నారు. ఇందులో 20 రోజుల హాఫ్ పే లీవ్, ఎనిమిది రోజుల క్యాజువల్ లీవ్, 2 రోజుల పరిమిత సెలవులు ఉన్నాయి. రాజ్యసభలో ఎంపీ సుమిత్రా బాల్మిక్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. కేంద్ర సహాయమంత్రి జితేంద్ర సింగ్ సమాధానం ఇచ్చారు. సర్వీస్ రూల్స్ ప్రకారం.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 30 రోజులు సెలవు తీసుకునేందుకు అర్హులని.. ఈ సెలవులను వృద్ధ తల్లిదండ్రులను చూసుకునేందుకు, ఇతర వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించవచ్చన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు తమ వృద్ధ తల్లిదండ్రులను చూసుకునేందుకు.. ఈ కారణంతో సెలవు తీసుకునేందుకు ఏమైనా అవకాశాలున్నాయా? అని ఎంపీ సుమిత్రా బాల్మిక్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ నిబంధనలు, 1972 ప్రకారం.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికి 30 రోజుల సెలవుల్లో 20 రోజులు హాఫ్ పే లీవ్స్, 8 రోజుల క్యాజువల్ లీవ్స్, 2 రోజుల పరిమిత సెలవులతో పాటు ఇతర అర్హత గల సెలవులు ఉంటాయి. ఆయా సెలవులను ఉద్యోగులు తమ వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవడం తదితర వ్యక్తిగత కారణాల కోసం తీసుకోవచ్చని కేంద్రమంత్రి తెలిపారు. సదరు ఉద్యోగి సెలవులు ఎందుకు పెట్టారని అడిగితే వృద్ధులైన తల్లిదండ్రులను చూసుకునేందుకని స్పష్టంగా పేర్కొనవచ్చు. అయితే, ఇవేమీ కొత్తగా ఇచ్చే సెలవులేమి కాకపోయినా.. వృద్ధ తల్లిదండ్రులను చూసుకునేందుకు సైతం సెలవులు తీసుకునే అవకాశం ఉందని చెప్పడం కొత్త విషయం.

# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ !

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు.రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో



రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి.

# శ్రావణమాసం ఆరంభం

**• వ్రతాలు, నోములకు పెద్దపీట**

**తిరుమల,జూలై25:** తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. శ్రావణ మాసం వర్ష ఋతువులో వస్తుంది.. కనుక విరివిగా వర్షాలు కురుస్తాయి. ఈ నెల హిందువుల లోగిళ్ళు ఆలయాలను తలపిస్తాయి. విష్ణువు, లక్ష్మీదేవులకు అత్యంత ఇష్టమైన మాసం శ్రావణ మాసం.. ఈ నెలలో మహిళలు వ్రతాలు, నోములు, పూజలను ఆచరిస్తారు. ఈ నెలలో ఆచరించే పూజల వలన విశేష ఫలితాలు లభిస్తాయని పెద్దల చెబుతారు. పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు.. కనుక ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం.. ఈ నక్షత్రం పేరుతొ ఏర్పడిన శ్రావణమాసం అని.. ఈ మాసంలో చేసే పూజలు అత్యంత ఫలప్రదమని పురాణాల కథనం. లక్ష్మీ ప్రదమైన మాసం.. శ్రావణ మాసం ఈ ఏడాది జూలై 25 వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యింది. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు మహిళలు ఆనందిస్తారు. తొలిరోజే శుక్రవారంతో ప్రారంభం కావడం విశేషం. ఇకపోతే శ్రావణం ప్రధానంగా వ్రతాలు, నోములకు ప్రసిద్ధి. మంగళవారం మంగళగౌరి వ్రతం.. ఈ మాసంలో మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. పార్వతి దేవికి మరొక పేరు గౌరీ దేవిని పూజిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్ళయిన వధువులు.. తప్పనిసరిగా ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలు నిండు ముత్తయిదువులుగా జీవిస్తారని ప్రతీతి. ఈ మాసంలో



శ్రీ వరలక్ష్మీ దేవిని పూజిస్తూ.. ప్రతి శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ముఖ్యంగా పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మీవ్రతాన్ని ఆచరిస్తారు. ఈ రోజున వరలక్ష్మి దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానమని నమ్మకం. అంతేకాదు ఈరోజున లక్ష్మీదేవిని పూజిస్తే అష్టయిశ్వర్యాలైన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. లక్ష్మీదేవి అనుగ్రహంతో కుటుంబం సుఖ సంతోషాలతో నెలకొంటుందని విశ్వాసం. దీపావళి తర్వాత జరుపుకొనే నాగులచవితి లాగ.. కొన్ని ప్రాంతాల్లో నాగుల పంచమిని జరుపుకుంటారు. ఈ రోజున నాగులకు పూజలను నిర్వహిస్తారు. పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి, నాగ దేవతను పూజిస్తారు. ఉపవాసం ఉంటారు. శ్రావణశుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి లేదా లలిత ఏకాదశి అంటారు. సంతానం లేనివారు వ్రతాన్ని ఆచరించడం శుభఫలితాను ఇస్తుంది. అంతేకాదు ఈరోజున గొడుగు దానమిస్తే విశేష ఫలితాన్ని పొందవచ్చని పురాణాలు పేర్కొన్నాయి. శ్రావణ రాఖీపూర్ణిమ లేదా జంధ్యాల పౌర్ణమి రోజు తన సోదరిని మేలు కోరుతూ సోదరి.. సోదరుని చేతికి రాఖీ కట్టే పండుగే ఈ రాఖీ పూర్ణిమ. అన్నదమ్ములకు రాఖీ కట్టి, నుదుట బొట్టు పెట్టి అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరిని ఆశీర్వదించి కానుకలివ్వడం ఆనవాయితీ. దీనినే జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం. అందుకనే ఈ పౌర్ణమిని జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. శ్రావణ పున్నమి రోజున శ్రీమహావిష్ణువు వేదాలను రక్షించడం కోసం హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. అందుకనే ఈరోజున కొన్ని ప్రాంతాల వారు హయగ్రీవ జయంతిగా జరుపుకుంటారు. అయన అనుగ్రహం కోసం పూజలు నిర్వహించి.. శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. తుంగభద్రానది తీరంలో మంత్రాలయంలో కొలువైన శ్రీ గురు రాఘ వేంద్రస్వామి జయంతి వేడుకలను శ్రావణ కృష్ణ విదియరోజున ఘనంగా నిర్వహిస్తారు. దుష్టశిక్షణ.. శిష్టరక్షణ కోసం శ్రీ మహావిష్ణువు ఎత్తిన ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం. శ్రీకృష్ణపరమాత్మ జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి. ఈరోజుని కృష్ణాష్టమి గా దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఈరోజు ఉట్టికొట్టడం ఆచారం. ఈ మాసంలో బహుళ పక్షంలో వచ్చే ఏకాదశిని కామిక ఏకాదశి అని అంటారు. ఈరోజున నవనీతాన్ని (వెన్న) దానం చేయడం వలన ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని నమ్మకం. శ్రావణ మాసములో కృష్ణపక్ష అమావాస్యని పొలాల అమావాస్యగా పిలుస్తారు. సంతానం కోసం ఈరోజున మహిళలు ప్రత్యేక పూజను నిర్వహిస్తారు. ఈరోజున అమ్మవారిని పూజిస్తే.. పిల్లలు కలుగుతారని నమ్మకం.



# వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం

**• దానిని ప్రోత్సహిస్తే ఆర్థిక పురోగతి**

**న్యూఢిల్లీ,జూలై27:** స్వవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమ టోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగు బడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నా యని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపునుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి.



# ఇడి తీరుపై మళ్లీ 'సుప్రీం' అసహనం

పాలకవర్గాలు తమ ప్రత్యర్థులపై పగ సాధించడానికి దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నాయన్న ఆరోపణలు గత కొంతకాలంగా వస్తున్నాయన్న సంగతి తెలిసిందే. ఇడి లేదా సిబిఐ దాడుల వెనుక కేంద్ర ప్రభుత్వ హస్తం ఉంటుందన్న విమర్శలు కొట్టిపారేయడానికి వీలులేదు. ఇదే నేపథ్యంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఇడి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్)ని వాడుకుంటున్నారని, ఇడి అధికారులూ అన్ని హద్దులు దాటేస్తున్నారని సుప్రీం కోర్టు సోమవారం (జులై 21న) తీవ్ర అసహనం వ్యక్తం చేయడం పాలకవర్గాల డొల్లతనాన్ని బయటపెట్టడమే. అంతేకాదు రాజకీయాల్లో పావుగా మారవద్దని ఇడికి కోర్టు హెచ్చరించింది. రెండు కేసుల విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. వీటిలో ఒకటి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య ముడా కేసుకు సంబంధించింది. రెండోది క్లయింట్‌లకు సలహాలు ఇచ్చినందుకు సీనియర్ న్యాయవాదులకు ఇడి సమన్లు జారీ చేసిన కేసు.కర్ణాటక కేసులో దిగువ కోర్టుతోపాటు హైకోర్టు కూడా సిద్ధరామయ్య భార్యకు ఉపశమనం కల్పిస్తూ చాలా స్పష్టంగా తీర్పులు ఇచ్చినప్పటికీ ఇడి అప్పీలు చేయడాన్ని సిజెఐ ప్రశ్నించారు. రాజకీయ



యుద్ధాలు ఎన్నికల వరకే పరిమితం కావాలి కానీ ఇందులో మిమ్మల్ని ఎందుకు వాడుకుంటున్నారు అని ఇడిని ప్రత్యక్షంగా ప్రశ్నించారు. మహారాష్ట్రలోనూ ఇడి నుంచి ఇలాంటి వైఖరినే చూశామని సిజెఐ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా ఇడిపై మద్రాసు హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. మనీలాండరింగ్ చట్టం పరిధిలోకి రాని అంశాలపై ఇడి కేసులు నమోదు చేయడం, ఆస్తులు జప్తు చేయడాన్ని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. పాలకవర్గాల చేతిలో కీలుబొమ్మగా మారి విపక్షపార్టీల నేతలపైనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులు జరుగుతున్నాయని, ఇడి డొల్లతనాన్ని సాక్షాత్తు సుప్రీం కోర్టే గణాంకాల సాక్షిగా ఎండగట్టడం గతంలోనూ జరిగింది.అయినా ఇడి తీరు మారడం లేదు. బిజెపి పాలనలో సిబిఐ, ఇడి దాడులు విచ్చలవిడిగా సాగుతున్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. 2004లో ఇడి 112 దాడులు మాత్రమే చేయగా, 2022లో ఈ సంఖ్య 3010 కి చేరింది. అంటే 27 రెట్లు పెరిగిందని తెలుసుకోవాలి. మనీలాండరింగ్ కేసుల్లో నమోదవుతున్న వాటిలో ఎక్కువ శాతం శిక్షలే పడటం లేదని, ఈ విషయంలో ఇడి సాక్షాధారాలు సమర్పించడంలో విఫలమవుతోందని సుప్రీం కోర్టు గతంలో తీవ్రంగా మందలించింది. యుపిఎ హయాంలో ఇడి నమోదు చేసిన కేసులు, జప్తు చేసిన ఆస్తులు, ఎన్‌డిఎ ఏలుబడిలో గత కొన్నేళ్లుగా నమోదవుతున్న కేసులు, జప్తులను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడుతున్నాయి. యుపిఎ ప్రభుత్వ హయాంలో (200405 నుంచి 2013 14) ఇడి ఆధ్వర్యంలో కేవలం రూ. 5346 కోట్ల ఆస్తులే జప్తు కాగా, మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 నుంచి 2022 వరకు రూ. 99,356 కోట్ల విలువైన ఆస్తులు జప్తు అయ్యాయి.

# సాయిలన్నపై దాడికి బదులు తీర్చుకుందాం

## దళిత వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించుదాం కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్ :** మాజీ ఎంపీపీ సాయిలన్నకు జరిగిన అన్యాయం ఎవ్వరికీ జరగలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దళిత వ్యతిరేకి కాంగ్రెస్‌ను గద్దె దించుదామని పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో నిర్వహించిన ఆత్మ గౌరవ గర్జన కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కార్ చేతిలో అవమానానికి గురైన దళిత బిడ్డ ముదాం సాయిలను కేటీఆర్ సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సాయిలన్నపై దాడికి బదులు తీర్చుకుందామని పిలుపునిచ్చారు. దళిత వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించుతామని అన్నారు. దళితులకు న్యాయం చేయాలని కేసీఆర్ దళిత బంధు పథకం తెచ్చారని కేటీఆర్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు 12 లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. 18 నెలల్లో కాంగ్రెస్ పాలనలో ఎల్లారెడ్డి నియోజ కవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. తెలంగాణ సెక్రటేరియ ్‌ట్‌కు కేసీఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాడని గుర్తుచేశారు. దళితులకు అన్ని పనుల్లో 26 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు. సాయిలు బట్టలిప్పి అవమానించినట్లు.. రేపు స్థానిక సంస్థల



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బట్టలు విప్పి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అభయహస్తం ఈ శతాబ్ది అతిపెద్ద మోసం అని కేటీఆర్ అన్నారు. రుణమాఫీ చేయకుండానే రైతులను మోసం చేశాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి రైతులకు రెండుసార్లు రైతు భరోసా ఎగ్గొట్టాడని కేటీఆర్ అన్నారు. రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు పడటం లేదు కానీ.. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని వ్యాఖ్యా నించారు. ఢిల్లీకి మూటలు పంపడంలో రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ రెడ్డి నమ్మక ద్రోహం చేశారని ఆరోపించారు. ఎల్లారెడ్డిపేట నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో కూడా కేసీఆర్ అన్ని పథకాలను అమలు చేశాడని గుర్తుచేశారు. కానీ చేతగాని రేవంత్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గురుకులాల్లో విద్యార్థులకు రేవంత్ రెడ్డి విషయం పెడుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. 100 మంది పిల్లను రేవంత్ రెడ్డి బలితీసుకున్నాడని అన్నారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే శక్తి ప్రజలకే ఉందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్ సస్పెన్స్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీసీ వర్గాల కోసం పెంచిన రిజర్వేషన్లను అమలు చేయాలని ఆలోచిస్తోంది. ఈ దిశగా పంచాయతీరాజ్ చట్టం, 2018కి సవరణలు చేయాలని నిర్ణయించి, తగిన ఆర్డినెన్సు ముసాయిదాను సిద్ధం చేసింది. జులై 11న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయంపై నిర్ణయం తీసుకుని, ఆర్డినెన్సును గవర్నర్ ఆమోదానికి జులై 15న పంపించారు. అయితే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆ ఫైల్‌ను సమగ్రంగా పరిశీలించి, తనంతట తానే నిర్ణయం తీసుకోకుండా ఢిల్లీలోని అటార్నీ జనరల్‌కు న్యాయసలహా కోసం పంపించినట్టు సమాచారం. న్యాయసలహాపై ఉత్కంఠ! కులగణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనకు రాష్ట్రం పూర్తిగా అంకితమైంది. ఈ మేరకు ఇప్పటికే అసెంబ్లీలో రెండు బిల్లులను ఆమోదించి, అవి




రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని కోరింది. ఆ బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదానికి ఎదురుచూస్తున్నాయి. ఇంకా ఆమోదం రాకపోవడం, తిరస్కరణ కూడాకపోవడంతో ప్రభుత్వం ఆర్డినెన్సు ద్వారా ముందడుగు వేసిందిఇప్పటికే రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో, ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదమిస్తారా? లేదా? అనే సందేహం కొనసాగుతోంది. ప్రత్యేకించి అటార్నీ జనరల్ ఏ విధమైన న్యాయ సలహా ఇస్తారన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, అది రాష్ట్రానికి బలమైన అధికారాన్ని ఇస్తుంది. కానీ, సుప్రీం కోర్టు గతంలో చెప్పినట్లు మొత్తం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదన్న నిబంధనను గవర్నర్ పరిగణనలోకి తీసుకుంటారేమో అన్న అనుమానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అటార్నీ జనరల్ ప్రతికూల సలహా ఇస్తే, ఆ ఆధారంగా గవర్నర్ ఆర్డినెన్సును తిరస్కరిస్తే, బీజేపీపై విమర్శలు రావొచ్చని రాజకీయ వర్గాల్లో విశ్లేషణ సాగుతోంది. ముఖ్యంగా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేకే బీజేపీ అడ్డుపడుతోందని కాంగ్రెస్ వర్గాలు ఆరోపించే అవకాశముంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రధాన అంశంగా ఇది

# చిన్నారిపై లైంగిక దాడి కామాంధుడికి కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష

**ఖమ్మం జిల్లా :** దేశంలో ఎన్ని కఠిన చట్టాలు వచ్చినా మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదు. నిత్యం ఏదో ఓ చోట మహిళలు, ఆడపిల్లలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. నిర్భయ, పోక్సో వంటి చట్టాలను సైతం కామాంధులు లెక్క చేయడం లేదు. అత్యాచారం చేస్తే ఉరిశిక్ష పడుతుందనే భయం ఉంటేనే ఇవి ఆగేలా కనిపిస్తున్నాయి. రెండేళ్ల క్రితం ఖమ్మం జిల్లాలో అలాంటి ఘటనే జరిగింది. అభం శుభం తెలియని చిన్నారిపై కామాంధుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. పోలీసులు అరెస్ట్ చేసి నిందితుకి కఠిన శిక్ష పడేలా చేశారు. వాదనల తర్వాత న్యాయస్థానం అతడికి 20ఏళ్ల జైలు శిక్ష విధించింది. కోర్టు తీర్పుపై బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. అతడికి 20 ఏళ్లు కాదు జీవితాంతం జైల్లోనే ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం ధర్మాతండాలో



నాలుగేళ్ళ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏండ్ల జైలుశిక్ష, 2 లక్షల జరిమానా విధిస్తూ ఖమ్మం జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి ఉమాదేవి తీర్పు ఇచ్చారు. ధర్మా తండాకు చెందిన బానోతు రాములు అనే వ్యక్తి 2023 ఆగస్టులో ఇంటి బయట ఆడుకుంటున్న నాలుగేండ్ల బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో కూసుమంచి పోలీసులు నిందితుడు రాములుపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. అనంతరం ఎంక్వైరీ రిపోర్ట్‌ను కోర్టులో దాఖలు చేశారు. వాదోపవాదాల అనంతరం నిందితుడు రాములుకు 20ఏళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. బాధిత కుటుంబానికి 5 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించారు. నిందితుడికి శిక్షపడేలా వ్యవహరించిన పోలీసులను ఖమ్మం సీపీ సునీల్ దత్ అభినందించారు.

# అంబేద్కర్ సాక్షిగా దళిత బిడ్డకు సన్మానం

**కామారెడ్డి జిల్లా:** అంబేద్కర్ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించిన దళిత బిడ్డ, మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ముదాం సాయిలుకు బీఆర్ఎస్ భరోసాగా నిలిచింది. కామారెడ్డి జిల్లా లింగంపేటలో నిర్వహించిన ఆత్మ గౌరవ గర్జన కార్యక్రమంలో భాగంగా ఎక్కడైతే సాయిలును పోలీసులు అవమానించారో.. అదే అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సత్కరించారు. అనంతరం నాగిరెడ్డిపేటలోని సాయిలు నివా సానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అక్కడే ముదాం సాయిలుతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, వేముల ప్రశాంత్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాజీ ఎంపీపీ సాయిలన్నకు జరిగిన అన్యాయం ఎవ్వరికీ జరగలేదని అన్నారు. దళిత వ్యతిరేకి కాంగ్రెస్‌ను గద్దె దించుదామని పిలుపునిచ్చారు. సాయిలన్నపై దాడికి బదులు తీర్చుకుందామని పిలుపునిచ్చారు. దళితులకు న్యాయం చేయాలని కేసీఆర్ దళిత బంధు పథకం తెచ్చారని కేటీఆర్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు 12 లక్షలు



ఇస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. 18 నెల్లో కాంగ్రెస్ పాలనలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. దళితులకు అన్ని పనుల్లో 26 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు. సాయిలు బట్టలిప్పి అవమానించినట్లు.. రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బట్టలు విప్పి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చొక్కాలు చించి.. కాలర్ పట్టుకుని లాక్కెళ్లి..ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున పోలీసులు దళితుల పట్ల దారుణంగా ప్రవర్తించారు. లింగంపేటలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ విషయంలో నేతల మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకున్నది. పోలీసులు అతిగా వ్యవహరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పాలకుల ఆదేశాలతో రెచ్చిపోయిన పోలీసులు.. దళిత నేతలపై దాష్టికాన్ని ప్రదర్శించారు. దళిత నాయకుడైన మాజీ ఎం పీపీ ముదాం సాయిలును సీఐ, ఇతర పోలీసులు టార్గెట్‌గా చేసుకున్నారు. ఒంటి మీద దుస్తులు ఊడిపోతున్నా పట్టించుకోకుండా ఈడ్చుకెళ్లి వాహనంలో పడేశారు. అర్ధనగ్నంగా మారిన దళిత నేతపై కనికరం కూడా లేకుండా పోలీసులు ప్రతాపం చూపించారు. ఈ నేపథ్యంలో కాం గ్రెస్ నేతలు, పోలీసుల తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన జరిగాయి. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. దళిత నాయకుడికి అంబేద్కర్ జ యంతి రోజునే ఎదురైన ఘోరమైన పరాభవాన్ని బీఆర్ఎస్ సీరియస్‌గా తీసుకున్నది. వెంటనే స్పందించిన కేటీఆ ర్ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఈ నేపథ్యం లో అమానవీయ ఘటనకు నిరసనగా నేడు బీఆర్ఎస్ ఆత్మగౌరవ గర్జన నిర్వహించనున్నది

# హైదరాబాద్‌లోని ఈ ప్రాంతాలు మరో జూబ్లీ హిల్స్ అవ్వడం పక్కా



**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా విమానాశ్రయాల సమీప ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ కొనసాగుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని చుట్టుముట్టిన గ్రామాలు, పట్టణాల్లో భూముల ధరలు ఆశ్చర్యకరమైన రీతిలో పెరిగినట్లు తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కరోనా తర్వాతి కాలంలో ు అంటే 2021 నుంచి 2025 మధ్య ు ఈ పెరుగుదల మరింత వేగంగా నమోదైందని నివేదికలు చెబుతున్నాయి. విమానాశ్రయానికి 50 కిలోమీటర్ల పరిధిలో డిమాండ్ కొనసాగుతోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు 2000కు ముందు వందల్లో.. ఇప్పుడెంతో పైకి. విమానాశ్రయం అభివృద్ధికి ముందు, శంషాబాద్ పరిధిలో భూముల రేట్లు చాలా తక్కువగా ఉండేవి. 1990ల చివరలో చదరపు గజం ధర రూ.500లోపే ఉండేదని అప్పటి రియల్ ఎస్టేట్ డీలర్లు చెబుతున్నారు. కానీ ఇప్పుడీ ప్రాంతం పూర్తిగా మారు రూపం దాల్చింది. శంషాబాద్, బుద్వేల్, సాతంరాయి, మామిడిపల్లి, తుక్కుగూడ వంటి ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లు, విల్లా ప్రాజెక్టులు భారీగా నిర్మాణంలో ఉన్నాయి. ఇవన్నీ విమానాశ్రయానికి 25–50 కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయి. ఎలా పెరిగాయి ధరలు. రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ స్క్వేర్యార్డ్స్ ప్రకారం, గత ఐదేళ్లలో విమానాశ్రయం సమీప భూగర్భాలు సగటున 74 శాతం ధరల పెరుగుదలను చవిచూశాయి. అపార్ట్‌మెంట్ల ధరలు చదరపు అడుగుకు రూ.6,000 నుంచి రూ.8,000 మధ్యగా ఉండగా, ఇతర ప్రముఖ ప్రాంతాల్లో అదే చదరపు అడుగు ధర రూ.9,000 నుంచి రూ.11,000 వరకు ఉంది. స్థలాల విషయంలో చూస్తే, విమానాశ్రయం సమీపంలో చదరపు గజం ధరలు రూ.55,000 నుంచి రూ.60,000 మధ్య ఉన్నాయి. అదే సమయంలో ఇతర నగర ప్రాంతాల్లో ఇవే రేట్లు రూ.75,000 నుంచి రూ.80,000 వరకు వెళుతున్నాయి. శంషాబాద్ పరిధిలో భవిష్యత్తు వాస్తవానికి ఇప్పటివరకు శంషాబాద్ చుట్టుపక్కల అభివృద్ధి ఆశించిన స్థాయికి చేరలేదని నిపుణులు అభిప్రాయపడ ుతున్నారు. జీవో 111 పరిమితులు, పరిశ్రమలు లేకపోవడం వంటి కారణాలు ప్రధానమైనవని వారు చెబుతున్నారు. అయినప్పటికీ, గత నాలుగైదేళ్లుగా దక్షిణ హైదరాబాద్ వైపు అభివృద్ధి బాగా ఊపందుకుంది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఎకరం స్థలానికి రూ.4 కోట్లు పలుకుతుండగా, ఇంకా కొన్ని ప్రాంతాల్లో చదరపు గజం రూ.5,000 నుంచి రూ.10,000 మధ్యలో దొరికే అవకాశముంది. విల్లాల ధరలు రూ.కోటికి పైగానే ఉంటున్నాయి. అభివృద్ధి పై స్పెషల్ ఫోకస్. ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా శంషాబాద్, తుక్కుగూడ, మహేశ్వరం ప్రాంతాల్లో మౌలిక వసతుల విస్తరణకు ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి. శ్రీశైలం–నాగార్జునసాగర్ రహదారుల మధ్యలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరగనుంది, ఇది విమానాశ్రయానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ యోచనలో ఉంది. మహేశ్వరం పారిశ్రామిక హబ్‌గా మారుతోంది. ఇటీవల ఓ జ్యువెలరీ తయారీ యూనిట్‌కు సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూడా జరిగింది. విమానాశ్రయం చుట్టూ రియల్ భూమ్పులు బడా నిర్మాణ సంస్థలు రిటైర్మెంట్ హోమ్స్, టౌన్షిప్‌లు నిర్మించేందుకు భూముల సేకరణ చేపట్టాయి. ఇప్పటికే పలు విద్యాసంస్థలు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడు తున్నాయి. ప్రాంతీయ వలయ రహదారి పూర్తయ్యే దశలో ఉండటంతో, శంషాబాద్ పరిధి రాబోయే కాలంలో భారీగా అభివృద్ధి చెందే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ఐఏఎస్ శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్ కొట్టివేత.



**హైదరాబాద్ :** ఓబులాపురం మైనింగ్ కేసు లో అధికారిణి శ్రీలక్ష్మి కి ఊహించని షాక్ తగిలింది. కేసు నుంచి తనకు విముక్తి కల్పించాలని ఇటీవలే ఆమె సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ చేపట్టిన కోర్టు ఆమె పిటిషన్‌ను తోసిపుచ్చింది. దీంతో ఆమె సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ రెండో సారి ఆమె పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం శ్రీలక్ష్మి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌కు కొట్టివేస్తూ తుది తీర్పును వెలువరించింది. కాగా, సీబీఐ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించారు. ఓంఎసీకి అక్రమంగా మైనింగ్ లీజు అప్పగించారని కోర్టుకు తెలిపారు. ఓఎంసీకి లీజు కేటాయించేలా శ్రీలక్ష్మి చొరవతీసుకున్నారని ఆరోపించారుపలు దరఖాస్తులు వచ్చినా ఓఎంసీకి మాత్రమే లీజు మంజూరయ్యేలా చూశారని ధర్మాసనానికి తెలిపారు. ఆమె అక్రమాలకు పాల్పడ్డారని అనడానికి పక్కా ఆధారాలు ఉన్నాయని, సాక్ష్యాధారాలు పరిశీలించాకే ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐ కోర్టు తీర్పును వెలువరించిందని కోర్టు దృష్టి తీసుకొచ్చారు. కేసులో సబితా ఇంద్రారెడ్డి కృపానందంకు ఊరట కల్పించారని.. తనకు కూడా కేసు నుంచి విముక్తి కల్పించాలనుకోవడం సరికాదని, శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేయాలని సీబీఐ తరపు న్యాయవాది తన వాదనలు వినిపించారు. ఈ మేరుకు ఇరు పక్షా వాదనలు విన్న ధర్మాసనం శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లుగా తీర్పును వెలువరించింది.

## నా జోలికి వస్తే నరికేస్తా బంజారాహిల్స్‌లో

## టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై వ్యక్తి బెదిరింపులు

**హైదరాబాద్:** బంజారాహిల్స్‌లో ఓ వ్యక్తి వీరంగం సృష్టించారు. రోడ్డు ఆక్రమణను అడ్డుకున్న టౌన్‌ప్లానింగ్ అధికారులను కత్తితో బెదిరించాడు. తన జోలికి వస్తే నరికేస్తానని రోడ్డు మీదే వార్నింగ్ ఇచ్చాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎమ్మెల్యే కాలనీలో ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించి ప్రహరీ గోడ



నిర్మిస్తున్నట్లు జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఇటీవల స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో శుక్రవారం నాడు పరిశీలనకు టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చారు. ఈ నేపథ్యంలో నూకారపు రామకృష్ణ అనే వ్యక్తి టౌన్ ప్లానింగ్ అధికారులతో వాగ్వాదానికి దిగాడు. అంతటితో ఆగకుండా కారులో నుంచి కత్తిని తీసుకొచ్చి.. ప్రహారీ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులను నరికేస్తానని బెదిరించాడు. కాగా, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఫిర్యాదుతో ఘటనాస్థలికి వచ్చిన ఫిలింనగర్ పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

## బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి తెలంగాణ విద్యార్థి సదస్సు


## హాజరుకానున్న కేటీఆర్, హరీశ్‌రావు



**హైదరాబాద్ :** బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి తెలంగాణ విద్యార్థి సదస్సు జూలై 26వ తేదీన జరగనుంది. హైదరాబాద్ ఉప్పల్‌లోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్‌లో ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ రెడ్డి తదితరులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సభా స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గ్యాదరి కిశోర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. శనివారం ఉదయం 10 గంటలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఉపన్యాసంతో ఈ సదస్సు ప్రారంభం కానుంది. లంచ్ తర్వాత ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ప్రసంగిస్తారు. తదనంతరం బీఆర్ఎస్వీ విద్యార్థులకు కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. కాగా, ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించిన కేటీఆర్

**ఖమ్మం జిల్లా :** డిప్యూటీ సీఎం.. వ్యవ సాయ శాఖ మంత్రుల ఇలాకాలోనూ రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు. యూరియా కోసం చెప్పులు క్యూల ైన్‌లో పెట్టి మరీ పడిగాపులు కాస్తున్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండల కేంద్ర ంలోని పీఏసీఎస్ గోడౌన్ ఎదుట యూరియా కోసం గంటల తరబడి ఎదు రుచూసి, ఓపిక లేక క్యూ లైన్‌లో చెప్పులు పెట్టి పడిగాపులు కాశారు. ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే రైతుల పరిస్థితి ఇలా ఉంటే,



రాష్ట్రంలో ఎంత అధ్వానంగా ఉందో అంటూ రైతన్నలు విమర్శిస్తున్నారు. కాగా, రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారుబస్తా ఎరువు కోసం రైతు బతుకు బరువు చేస్తావా అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. క్యూలైన్‌లో ఉన్న ఈ చెప్పులే.. చెప్పుల దండలుగా మారే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. ఇవాళ క్యూలైన్ లో ఉన్న ఈ చెప్పులే.. ఈ చేతకాని పాలనపై చెలరేగడం ఖాయమని.. పాలకుల చెంపలు చెళ్లుమనిపించడం తథ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల కోసం రైతులు డిపోల వద్ద పడిగాపులు పడుతున్న దృశ్యాలు నిత్యకృత్యమైపోతున్నాయి. ముఖ్యంగా యూరియా కొరత సంక్షోభంగా పరిణమిస్తున్నది. ఎరువుల డిపోల వద్ద పెద్ద సంఖ్యలో రైతులు గుమిగూడుతుండటంతో పోలీసు భద్రత ఏర్పాటుచేయాల్సి వస్తుండటం గమనార్హం.

# నీస అక్షర జ్ఞానం ఉండాలి : జే సి



**అల్లూరు జిల్లా :** అల్లూరి జిల్లాలో వయోజన విద్యా కార్యక్రమం క్రింద శిక్షణ పొందే వారికి కనీస అక్షర ధ్యానం ఉండాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ ఆదేశించారు. ఉల్లాస అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా సమన్వయ కమిటీ సమావేశం పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో గురువారం జరిగింది. ఉల్లాస్ క్రింద చదవడం, పుస్తకాల నిర్వహణ, కనీస పరిజ్ఞానం ఉండాలన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలన్నారు.

# అల్లూరి జిల్లాకు భారీ వర్ష సూచన



**అల్లూరి జిల్లా** .అల్లూరి జిల్లాలో రాగల మూడు రోజులలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం నోడల్ అధికారి అప్పలస్వామి శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు.గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వేస్తాయని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాలు కురిసినప్పుడు వాగులు, గడ్డలు దాటేందుకు సాగించవద్దని అన్నారు.

# అల్లూరి జిల్లాలో పడిపోయిన ఆగాకర ధర



**అల్లూరు జిల్లా :** అల్లూరి జిల్లాలో ఆగాకర రేటు శుక్రవారం గణనీయం గా తగ్గింది. గత వారం రాజవొమ్మంగి పరిసర గ్రామాల్లో రూ 140 లు ఉండగా నేడు రూ. 100 ల చొప్పున కొనుగోలు చేస్తున్నారని రైతులు తెలిపారు. అడ్డతీగల, రాజవొమ్మంగి, కొయ్యూరు,వై రామవరం,చింతపల్లి ఈ పంట అధికంగా సాగు చేస్తున్నారు. ఇక్కడ నుండి నర్సీపట్నం, అనకాపల్లి,విశాఖపట్నం కు ఎగుమతి చేస్తున్నారు. రేటు తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# అల్లూరి: ఉపాధి హామీ వేతనాలు పడక ఉపాధి శ్రామికుల ఇబ్బందులు






**అల్లూరి జిల్లా :** అడ్డతీగల,వై రామవరం, గంగవరం మొదలగు మండలాల్లో గత రెండు నెలల నుండి ఉపాధి హామీ పనులు చేయడం జరిగినది. అనగా 8 వారాలు పనిచేయడం జరిగినది. కానీ ఇంతవరకు ఉపాధి శ్రామికుల వేతనాలు రాకపోవడంతో ఉపాధి శ్రామికులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని శ్రామికులు మీడియా కు తెలియజేయడం జరిగినది. పనిచేసిన 15 రోజులకే వేతనాలు చెల్లిస్తామన్న ప్రభుత్వం రెండు నెలల పాటు వేతనాలు అందని పరిస్థితి అయింది. ఈ సమస్యను ప్రభుత్వం వారు వెంటనే స్పందించాలని ఉపాధి శ్రామికులు కోరడమైనది.

# బడి ఈడు పిల్లలు అందరూ పాఠశాలలో ఉండాలి



**అల్లూరు జిల్లా .** రంపచోడవరం డివిజన్లో వయసు పిల్లలు అందరూ పాఠశాలలో చదువుతూ ఉండాలి. ఐ టి డి ఏ పిఓ సింహాచలం అన్నారు. ఐటిడిఏ కార్యాలయంలోని డివిజన్ వివిధ పాఠశాలల హెచ్ఎం లతో సమావేశం నిర్వహించారు. డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాల్సిన బాధ్యత టీచర్స్ పై ఉందన్నారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం ముఖ హాజరు తప్పనిసరి అన్నారు. నాణ్యమైన విద్య బోదన జరగాలన్నారు. డిడి రుక్మాంగదయ్య, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# బలిజ సంఘంకాపు నాడు లో పాల్గొన్న జనసేనానాయకులు


యువ కాపునాడు
కాపునాడు అనుబంధం
Date : 05-07-2025
DORIGONDLA DAKARAJA
Appointed as
GENERAL SECRETARY,
RAJAMPET PARLIAMENTARY
YUVA KAPUNADU
Dear Dakaraja,
You are appointed as General Secretary to Rajampet Parliamentary YUVA KAPUNADU .
This is the confirmation letter for the above designation, and we hope that you will contribute your skills and experience to the growth of KAPUNADU organisation.
We congratulate you on your appointment and wish you a long career with us. We assure you have a great journey and get our full support for development of KAPUNADU in your area. And it also helpful in your personnel growth in the society.



**మదనపల్లి** :బలిజ సంఘం అయినటువంటి యువ కాపునాడు లో జనసేన పార్టీ నాయకులు దొరిగుండ్ల డాకరాజు రాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రెటరీగా అలాగే నియోజకవర్గ మదనపల్లి అధ్యక్షులుగా కుప్పాల శంకర నియమించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ తరపున రాయల సీమ రీజనల్ కో ఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత కి యువ కాపునాడు రాజంపేట పార్లమెంట్ శెట్టి సీతారాం కి యువ కాపు నాడు రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి చైతన్య కి అలాగే శెట్టి సీతారాం కి,నియామక పత్రాలు అందజేసిన జనసేన పార్టీ నాయకులు రామాంజ నేయులు,దారం హరికి కృతజ్ఞతలు తెలిపారు తమకిచ్చినటువంటి ఈ కర్తవ్యాన్ని మనసా వాచా కర్మణా శక్తి వంచన లేకుండా మా కర్తవ్యాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. బలిజ కులం వారు పెద్దన్న పాత్ర పోషించి ఇతర కులాలను కలుపుకొని ముందుకు పోమన్న మాటలు తూచాతప్పకుండా పాటిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజెశారు

# కార్గిల్ విజయం భారత వీర జవాన్లకు అంకితం

**(26 జూలై "కార్గిల్ విజయ్ దివస్" సందర్భంగా)**

1998లో మన దేశంతో పాటు పాకిస్థాన్ కూడా అణ్వస్త్రాలను ప్రయోగించి తమ సత్తా చాటుకొని అణ్వస్త్ర దేశాల జాబితాలో చోటు దక్కించుకున్నాయి. దేశ సరిహద్దుల్లో శాంతి స్థాపన దిశగా ఉద్రిక్తతలు తగ్గించేందుకు రెండు దేశాలు ఫిబ్రవరి 1999లో లాహెూర్ డిక్లరేషన్‌లో సంతకాలు చేశాయి. ముందు బుద్దిమంతుల వలె, వెనుక మోసగాళ్ల వలె నడపకున్న చరిత్ర కలిగిన పాకిస్థాన్ తన నీచ బుద్ధిని తరుచుగా చూపిస్తూనే ఉన్నది. ఇలాంటి దుర్బుద్ధి కలిగిన పాపాల పాకిస్థానీ కుట్రల్లో భాగంగా కశ్మీర్‌లో అలజడి సృష్టించడం, సైన్యం చొరబాట్లు జరపడం, ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి భారత్‌లో హింసాత్మక చర్యలను ప్రేరేపించడం, వాస్తవాదీన రేఖను దాటి వ్యూహాత్మక కీలక భారత భూభాగాన్ని ఆక్రమించే ప్రయత్నాలు చేయడం తరుచుగా కొనసాగుతూనే ఉన్నాయి.

**ఆపరేషన్ విజయ్ మిలిటరీ విజయం:**

1999 అక్టోబర్, మే మాసాల్లో లడక్ ప్రాంత కార్గిల్ జిల్లా సరిహద్దుల్లో పాకిస్థానీ సైనికులు వాస్తవాదీన రేఖను 130 – 200 చ కి మీ మేర దాటి భారత భూభాగంలోకి ప్రవేశించి, పర్వత శిఖరాలను, వ్యూహాత్మక మిలిటరీ స్థావరాలను ఆక్రమించారు.ఈ ఆక్రమణలతో కశ్మీర్, లడక్‌ల మధ్య సంబంధాలను అడ్డుకోవాలనే కుట్రలను పన్నింది పాపాల పాకిస్థాన్. 03 మే 1999 రోజున గొర్ల కాపరుల ద్వారా అసలు పాకిస్థాన్ దురాలోచనలను పసిగట్టిన భారత సైనికులు, పరిస్థితుల తీవ్రతలను గమనించి ఉన్నతాధికారులకు చేరవేయడం జరిగింది. పరిస్థితులను లోతుగా అన్వేషించిన భారత రక్షణ శాఖ, కేంద్ర ప్రభుత్వం "ఆపరేషన్ విజయ్" పేరుతో రెండు లక్షల సైనిక బలగాలతో కార్గిల్ పరిరక్షణ దిశగా యుద్ధం ప్రకటించింది. యుద్ధానికి అనువైన ఎత్తైన భూభాగాలను ఆక్రమించిన పాక్ సైన్యం, చొరబాటుదారులదే పై చేయిగా ప్రారంభంపైన భీకర యుద్ధం రెండు నెలలు, 3 వారాలు, 2 రోజులు కొనసాగింది. ఈ పోరులో పాకిస్థాన్ ఆక్రమించిన భారత భూభాగాలను తిరిగి చేజిక్కించుకొని, 26 జూలై 1999 రోజున భారత్ విజయాన్ని ప్రకటిస్తూ, "టైగర్ హిల్స్"పై జాతీయ పతాకాన్ని ఎగురవేసి అధికారికంగా యుద్ధం ముగిసినట్లు, పాక్ సైన్యం తలవంచి తోక ముడిచినట్లు ప్రకటించింది.

**ప్రతికూల వాతావరణంలో.. కార్గిల్ పర్వత మంచు శిఖరాల్లో ..:**

కార్గిల్ యుద్ధ విజయంలో భారత ఆర్మీతో పాటు ఇండియన్ ఏయిర్ ఫోర్స్ కూడా చేయి అందించడంతో పాకిస్థాన్ సైన్యం తలవంచక తప్పలేదు. భారత సైన్యం చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, ప్రాణాలను సహితం లెక్కించక ముందడుగు వేసిన జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, అమర జవాన్లకు నివాళులు అర్పిస్తూ ప్రతి ఏట 26 జూలై రోజున దేశ భక్తి ఉప్పొంగే "కార్గిల్ విజయ్ దివస్"ను ప్రతి భారత పౌరుడు అత్యంత అభిమానం, దేశం పట్ల ప్రేమతో ఘనంగా నిర్వహించుకోవడం సర్వసాధారణం అయ్యింది. కార్గిల్ విజయ్ దివస్ రోజున ఢిల్లీలోకి ఇండియా గేట్ వద్ద అమర జవాన్ జ్యోతి వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించడంతో పాటు దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం పరిపాటి అయ్యింది. శ్రీనగర్‌కు 205 కిమీ దూరంలో ఉన్న కార్గిల్‌లో రక్తం గడ్డకట్టకు పోయే అతిశీతల –45 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతల నడుమ భారత సైన్యం చేసిన యుద్ధం అనన్యసామాన్యం, అనితరసాధ్యం అని చరిత్ర రుజువు చేస్తున్నది.

**కార్గిల్ యుద్ధంలో భారీ ప్రాణనష్టాలు:**

ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పర్వత శిఖరాల పై భాగాన దొంగచాటుగా చేరిన పాక్ సైనికులతో పర్వతాలు ఎక్కుతూ, పాక్ కాల్పులను తప్పించుకుంటూ,భారత సైన్యం చూపిన యుద్ధ నీతి రేపటి మిలటరీ చరిత్రకు పాఠ్యాంశం అవుతుం దనడంలో అతిశయోక్తి లేదు. ఈ యుద్ధంలో రెండు వైపుల సైనికులు ప్రాణాలను కోల్పోవలసి వచ్చింది. "ఆపరేషన్ సఫేద్? సాగర్" పేరుతో ముందుకు సాగిన కార్గిల్ పోరులో భారత పక్షాన 527 మంది ప్రాణత్యాగం చేయడంతో పాటు 1,363 మంది సైనికులు గాయపడ్డారు. పాకిస్థాన్ పక్షాన 1,200 సైనికులు–చొరబాటు దారులు మరణించగా, 1,000కి పైగా గాయపడ్డారు.నిత్యం చొరబాట్లనా ప్రోత్సహించడం, ఉగ్రవాదుల కు శిక్షణలు ఇవ్వడంతో పాటు ఆధునిక ఆయుధాలను అందించడం చేస్తున్న పాకిస్థాన్‌కు గతంలోనే 1947, 1965, 1971 ఇండోపాక్ యుద్ధాల్లోను ఓటమి పరాభవాలు చవి చూపింది. కార్గిల్ యుద్ధంలో భారత వీర అమర జవాన్ 'కెప్టెన్ విక్రమ్ బాత్రా'ను "కార్గిల్ హీరో"గా, హెలికాప్టర్ పైలెట్ 'ఫ్లైట్ లెఫ్టినెంట్ గుంజన్ సక్సేనా'ను "కార్గిల్ గర్ల్"గా వారి వీరత్వాన్ని ప్రస్తుతిస్తున్నది.

**ఆపరేషన్ సింధూర్ - 2025 :**

కుక్క తోక వంకరే అన్నట్లుగా ఇటీవల 22 ఏప్రిల్ 2025 రోజున పహెల్గామ్ దుర్ఘటనలో పాక్ ఉగ్రవాదులు 26 మంది అమాయక హిందువులను గుర్తించి కాల్చి చంపడంతో కన్నెర్ర చేసిన భారత్ "ఆపరేషన్ సింధూర్" పేరుతో పాక్ ఉగ్ర స్థావరాలను బాంబులతో మట్టుబెట్టడం, పాకిస్థాన్ మిలటరీ స్థావరాలను నేలమట్టం చేయడం, పాకిస్థాన్ ఓటమిని అంగీకరించే స్థితికి తీసుకురావడం కూడా చూసాం. నేడు తాత్కాలిక యుద్ధ విరమణ ఒప్పందం కొనసాగినా ఏ క్షణమైన పాక్ తోక కదిపితే భారత సైన్యం ధీటుగా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. రాబోయే రోజుల్లో పాక్ పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించాల్సిందే, బుద్ధిలేని పాకిస్థాన్‌కు తగిన స్థానం చూపాల్సిందే.

కార్గిల్ యుద్ధంలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ల కుటుంబాలకు బాసటగా నిలుద్దాం. కార్గిల్ విజయంలో భాగస్వాములైన జవాన్లను హృదయపూర్వకంగా అక్కున చేర్చుకొని సన్మానించుకుందాం. కార్గిల్ యుద్ధ చరిత్రను నేటి యువతకు వివరిస్తూ, వారిలో భారత్ పట్ల ప్రేమను రగిలిద్దాం. జై జవాన్, జై కిసాన్, జై విద్వాన్, జై అనుసంధాన్, భారత్ మాతా కీ జై అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు వినిపిద్దాం.

కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఉపాధి కూలీల పొట్ట కొట్టిన అధికారులు తక్షణమే ఉపాధి కూలీల బిల్లులు చెల్లించాలి

**అడ్డతీగల :**ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్. ఆదివాసి బృందం ఆదివాసి హక్కుల చట్టాలపై అవగాహన కల్పించిన కొరకు అడ్డతీగల మండలం డి భీమవరం గ్రామానికి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్తు సంఘానికి డి భీమవరం ప్రజలు వారు పని చేసిన ఉపాధి కూలీ డబ్బులు ఎంతవరకు అధికారులు చెల్లించలేదని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ శ్రీను మాట్లాడుతూ 2024 నుండి 2025 ప్రస్తుతం వరకు డి భీమవరం ప్రజలు చేసిన ఉపాధి కూలీ పనులు డబ్బులు ఇప్పటివరకు వాళ్లకి జమా కాలేదని ఇది అధికారులు నిర్లక్ష్యం వలెనే జరిగిందని ఆయన మండిపడ్డారు. రెక్కాడితే డొక్కాడని ప్రజలు ఉపాధి డబ్బులు అధికారులు బిల్లులు చేసుకొని చేసుకున్నట్లు తెలిసి వచ్చిందని ఆయన ఆరోపించారు. ఆదివాసి ప్రాంతాలలో ప్రజల సాధారణంగా వర్ష తార పంటలపై ఆధారపడి జీవిస్తారని అలా పండిన పంటల క పలా సాయం సంబంధించిన ఆర్థిక ఫలాల కూడా ఎప్పటికో వాలి చేతికి వస్తాయని ఈ మధ్యకాలంలో వాళ్ళకి ఉపాధి కూలీ డబ్బులు మాత్రమే వాళ్ళు కడుపు నింపుతాయని ఇటువంటి వారు కడుపు




కాజేయడం ఎంతవరకు సమన్ని ఆయన ప్రశ్నించారు. ఉపాధి కూలీ డబ్బులపై ఎప్పుడు కప్పుడు ఎడిట్ జరగాలని ఆడిట్ జరిగినప్పటికీ తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని ప్రజలు తమ దృష్టికి తీసుకొని వచ్చినట్లు ఆయనే తెలియజేశారు. కొంతమంది వర్క్ సాక్ష్యం కాలేదని అందుకే మీకు డబ్బులు రాలేదని తెలియజేశారు ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు దీనిపై స్పందించిన ఆదివాసి సంక్షేమ నాయకులు అసలు వర్క్ సెక్షన్ జరగకుండా పనులు ఎలా చేస్తారని ఇదంతా కూడా అధికారులు ఆడుతున్న నాటకమని వచ్చిన డబ్బులు అధికారులు దోచుకుని తర్వాత వేరే రైతులకు వచ్చే ఈ ఉపాధి కూలీలకి అరక కొరక చెల్లించాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసిందని ఆయన మండిపడ్డారు సంబంధిత అధికారులు దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉపాధి కూలీలకు వారి రావాల్సిన డబ్బులు చెల్లించవలసి దీనిపై న్యాయపోరాటం చేస్తామని ఆయన ఎక్కించారు. పోరాడితేనే మన సమస్య పరిష్కారం అవుతుందని పోరాడ నీదే ఈ అధికారులు మన సమస్యలు పట్టించుకోగలరని ఈ సందర్భంగా ఆయన ప్రజలు తెలియజేశారు ఉపాధి కూలీ డబ్బులు చెల్లించే వరకు ఆదివాసి సంక్షేమ పరిషత్తు ప్రజల పక్షాన నిలుస్తాం అని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్ ఆదివాసి సంక్షేమ పరిస్థితి మండల అధ్యక్షులు కారు అరుణకుమారి మండల నాయకులు పురుషోత్తం. ఆదివాసి ప్రజల ముళ్ళ వెంకటలక్ష్మి. దుక్కరాజు లక్ష్మి. కోపిరి నాగల నాగమ్మ. చెక్కాయిస్వమ్మ తదితరులు పాల్గొన్నారు

# పోలవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం..

**జీలుగుమిల్లిలో ఉచిత మెడికల్ క్యాంప్, కుట్టుమిషన్ల పంపిణీ. పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరా**






**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని జీలుగుమిల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాని కి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.కార్యక్రమ ప్రారంభంలో గ్రామంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మమతా హాస్పిటల్ వైద్య బృందం వారు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ద్వారా గ్రామస్థులకు ఉచిత వైద్య సేవలు తో పాటు రక్తపరీక్షలు చేసి మందులు అందించారు.మహిళల ఆత్మనిర్భరత దృష్ట్యా మిషన్ హెూప్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయడం విశేషమని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఆ సంస్థ ప్రతినిధి జాషువా చేస్తున్న సేవలను ప్రశంసించారు. సేవా కార్యక్రమాల్లో ముందుండే అంబేద్కర్ యూత్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ు "పోలవరం నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఇటువంటి మెడికల్ క్యాంపులు నిర్వహించి, ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ అందించడమే మా లక్ష్యం. మమతా హాస్పిటల్, మిషన్ హెూప్ సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున మా సంపూర్ణ మద్దతు ఉంటుంది" అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనకు రవికుమార్, జీలుగుమిల్లి మండల జనసేన అధ్యక్షుడు పసుపులేటి రాము, నేతలు చిర్రి శ్రీనివాస్, పూనెం ఆదిత్య, కూరం వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# టి.నరసాపురం జూనియర్ కాలేజీలో శక్తి యాప్, మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన టి నరసాపురం ఎస్ఐ జయ బాబు.




**ఏలూరు జిల్లా :** టీ.నరసాపురం మహిళల భద్రత, శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాలపై జాగ్రత్తలు మరియు రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించేందుకు టీ.నరసాపురం మండలం జగ్గవరం గ్రామములో హై స్కూల్ లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ఐ జయ బాబు ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ గారి ఆదేశాలపై పోలవరం డీఎస్పీ శ్రీ ఎం. వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో జీలుగుమిల్లి ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మరియు టీ.నరసాపురం ఎస్ఐ జయబాబు నేతృత్వంలో నిర్వహించబడింది. శక్తి యాప్ అవగాహన: మహిళలు అత్యవసర సమయంలో పోలీసుల సహాయం పొందే దుకు శక్తి యాప్ ఎంతో ఉపయోగకరమని, అందరూ తప్పని సరిగా తమ ఫోన్లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. మహిళా భద్రతపై ఇంటర్నెట్, మోడరన్ కమ్యూ నికేషన్ వేదికల వాడకంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్య లు, వాటిపై చట్టబద్ధమైన పరిష్కార మార్గాలు వివరించారు.సైబర్ నేరాలపై హెచ్చరికలు సోషల్ మీడియా మోసాలు,ఫేక్ అకౌంట్లు, డేటా షేరింగ్ వల్ల ఎదురయ్యే ప్రమాదాలు గురించి విద్యార్థులకు వివరించి, డిజిటల్ భద్రత పాటించాల్సిన విధానాలను వివరించారు. రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నా, హెల్మెట్, సీటు బెల్ట్ వాడకాన్ని అలవాటు చేసుకోవాలి. యువత ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే వారి భవిష్యత్తు ప్రమాదంలో పడవచ్చని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగ్గవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని శక్తి యాప్ ను ద్వారా మహిళల, బాలికల భద్రత పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లుగా టీ నర్సాపురం ఎస్ఐ జయ బాబు తెలియ చేసినారు.

# బస్సు రావాలంటే రోడ్డు రిపేరు చేయాల్సిందే



**అడ్డతీగల :**
అల్లూరు జిల్లా. అడ్డతీగల మండలం కోల్లవ గ్రామంలోకి బస్సు రావడం లేదు. పాడేరు. నర్సీపట్నం. రాజ వొమ్మంగి. అడ్డతీగల మీదగా రంపచోడవరం వరకు గ్రీన్ హైవే వేయడం జరిగింది. హైవే రోడ్డు నుంచి బస్సు కోన లోవ ఊర్లోకి రావాలంటే రోడ్డు ఎక్కడ చూసినా గుంతలు గుంతలు గా ఉంది ఆర్టీసీ బస్సు రావడానికి ఎంతో ఇబ్బంది పడుతుంది కనుక స్థానిక సర్పంచ్ భూముల అర్జమ్మ. మరి పిచా చట్టం చైర్మన్. ఒడుగుల వీరబాబు. రోడ్డును రిపేర్ చేయించడం జరుగుతుంది

# అంగల్లు గ్రామ పంచాయతీ లో పి 4 అవేర్నెస్ ప్రోగ్రాం





**మదనపల్లి :**మనకూటమి ప్రభుత్వం పేదరికం పైన యుద్ధం చేస్తూ ఉంది మనం కూడా అందరం కలిసి మన అంగళ్ళు గ్రామం లో మరియు కురబలకోట మండలం లో ఉన్న అన్ని గ్రామాల లో పేదరికంలో ఉన్న వారిని మన ప్రభుత్వ పథకాల అర్హత అందరికి అందేలా చేయాలని కోరుకుంటూ ఈ కార్యక్రమము లో ఎం డి ఓ సెక్రటరీ సర్పంచ్ విశ్వరెడ్డి మరియు టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు శెట్టి సీతారాం జనసేన కురబలకోట మండల అధ్యక్షుడు గుర్రాల మనోజ్ కుమార్ మాట్లాడారు. ఈప్రోగ్రం లో అందరూ గొవ్. స్టాఫ్ టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అమిలినేనిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి





**అనంతపురం :**అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి నేడు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కళ్యాణ దుర్గం, శెట్టూరు మండలాల సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, రంగప్ప చౌదరి, డైరెక్టర్లు శ్రీరాములు, కొత్తూరు నాగన్నలు స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం కేశవ రెడ్డి ఏడీసీసీ బ్యాంకు సీఈఓ సురేఖరాణి ఎమ్మెల్యే అమిలినేని ని సన్మానించారు

# ఏ సి బి కి చిక్కిన కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ నారాయణ స్వామి



**అనంతపురం :**రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగేంద్ర నుంచి ఐదులక్షలు లంచం తీసుకుంటూ ఏసి బి అధికారులకు చిక్కిన సబ్ రిజిస్టర్ నారాయణ స్వామిజిల్లా లోనే అత్యంత అవినీతి సబ్ రిజిస్టర్ గా గుర్తింపు తెచ్చుకున్న నారాయణ స్వామి. సామాన్య ప్రజల నుంచి వ్యాపారస్తుల వరకు అందరిని లంచాల కోసం పీడించిన డబ్బు పిశాచి నారాయణ స్వామి
ఇటువంటి లంచగొండి ఏ సి బి అధికారులకు పట్టుపడటంతో హర్షం వ్యక్తం చేస్తున్న కళ్యాణ దుర్గం ప్రజలు అసలే రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయి వ్యాపారస్తులు స్థలాలు అమ్ముడు పోక చాలా ఇబ్బందులు పడుతున్నా రని ఇటువంటి లంచగొండిల వలన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు

# పదోన్నతి పై వెళుతున్న ఎస్ఐసాకే త్రినాథ్ కు ఘన సన్మానం



**అనంతపురం :** సబ్ ఇన్స్పెక్టర్లు గా (ఎస్ ఐ) పదోన్నతి పొందిన మంచికి మారుపేరు,ప్రజాసేవే పరమావిధి గా భావించే అనునిత్యం జనం మధ్య ఉండే వాల్మీకి ముద్దు బిడ్డలు మా మామ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సాకే త్రిలోకనాథ్ కి,మరో వాల్మీకి ఆణిముత్యం సూర్యనారాయణ కి,చిరు సత్కారం అంది స్తూ..భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని పేద ప్రజలకు మరింత తోడుగా, బాసటగా నిలిచే శక్తిని ప్రసాదించాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని చంద్ర చర్ల హారి కోరారు

# కర్నూలు నగర ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి




**కర్నూలు :** నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా ప్రజలు తాగునీటి ట్యాంకర్ల కోసం తమ స్థానిక సచివాలయంలోని అడ్మిన్ కార్యదర్శిని సంప్రదించగలరు. ఒకవేళ అందుబాటులో లేనిపక్షంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కంట్రోల్ రూం నెంబర్లకు సంప్రదించగలరు.
1. 9490137006 2. 8790270528 3. 8074872865 4. 9014323001
5. 9885864412 ఇట్లు.. మీ.. పి.విశ్వనాథ్, కమిషనర్ – కర్నూలు నగరపాలక సంస్థ

# ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సలకం చెరువు ఎస్ బి ఐ స్టేట్ బ్యాంక్ ముందు నిరసన

**అనంతపురం :**సింగనమల నియోజకవర్గం లోని సనకలచెరువు ఎస్బిఐ స్టేట్ బ్యాంక్ ముందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ. సలకం చెరువు ఎస్బిఐ బ్యాంకుఅధికారులు తల్లివందనం. ఉపాధి హామీ డబ్బులు. బాత్రూం బిల్లులు. అప్పులకు జమ చేసుకుండే వాటిని వెంటనే బ్యాంకు అధికారులు ఖాతాదారులకు ఇవ్వాలని... సల కం చెరువు ఎస్బిఐ బ్యాంక్ ఖాతాదారులు తెలుపుతున్న విషయ ము ప్రభుత్వం వేస్తున్న సంక్షేమ పథకాలు తల్లివందనం ఉపాధి డబ్బులు తక్షణమే ఖాతాదారులకు అకౌంట్ లోకి జమ చేయాలని కోరుతూ ప్రభుత్వం వేస్తున్న సంక్షేమ పథకం పేదలకు అందా ల్సిన సొమ్మును పేదలకు అందకుండా జలగల్లాగా రక్తం వచ్చేం తవరకు పీల్చి పిప్పి చేసి బ్యాంక్ అధికారులు. నియంత పాలన తో మాట్లాడుతూనిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పేదలకు కడుపు కొడు తున్నారు. ప్రభుత్వం మంచి చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తుంటే ఈ సంక్షేమ పథకాలు నీరు కారుస్తున్నారు. కనుక ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ప్రభుత్వం ఎస్బిఐ అధికా రుల మీద చర్యలు తీసుకుని అప్పులకు జమ చేసుకునే డబ్బుల నువెంటనే ఇవ్వాలని కోరుతూ. మరియు బంగారం కు డబ్బులు





కట్టించుకుని వారికి బంగారం ఇవ్వలేదు వెంటనే బంగారు ఇవ్వా లని. ధర్నా వంట వర్క్ చేస్తుండగా పోలీసులు జోక్యం చేసుకొని సిఐఎస్ఐ మీకు న్యాయం చేస్తామని స్టేషన్కు పిలిపించడం జరిగింది ఎస్ఐ ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ బాలచంద్రుడు, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్ ను పిలిపించి మాట్లాడడం జరిగింది వీరి సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకుపోయి లబ్దిదారులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది రెండు మూడు రోజులలో పేదలకు న్యాయం చేసి ప్రభుత్వ పథకాలు ద్వారా వచ్చిన డబ్బులు తిరిగి వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తిరిగి ధర్నాలు నిరసనలు చేస్తామని తెలియజేశారు ఏ సందర్భంలో కొన్ని డిమాండ్లు వారి దృష్టికి పెట్టారు డిమాండ్స్ అప్పులకు జమ చేసుకున్న డబ్బులు ఇవ్వాలని కోరుతూ. మరియు పిల్ల అందాల్సిన తల్లి వందనం పథకం పిల్లల అంద కుండా జలాల్ లాగా పట్టిపీడిస్తున్న సలకం చెరువు ఎస్బిఐ బ్యాంక్ అధికారుల పైన చర్యలు వెంటనే తీసుకొని డబ్బులు వెంటనే తల్లి ఖాతాలోకి జమ చేయాలని కోరుతూ. బంగారు డబ్బులు కట్టించుకుని బంగారు ఇవ్వలేదు వెంటనే బంగారు ఇవ్వాలని. రైతులకు క్రాఫ్ లోన్లు ఐదు ఎకరాలు ఉన్న రైతులకు ప్రతి రైతుకు 5లక్షల వరకు ఇవ్వాలని. కోరుతూ. పాల్గొన్నవారు. వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి అధ్యక్షులు సుంకన్న రామాంజనేయులు లక్ష్మీనారాయణ రెడ్డి. కుళ్లాయప్ప. లక్ష్మీనారాయణ ఆంజనేయులు సూర్య ప్రకాష్ చిన్నమట్ల గొంది శ్రీనివాసులు రామకృష్ణ కుళ్లాయప్ప చిన్నకాకోనప్ప రామ్మోహన రాములమ్మ నరసక్క రామాంజనేయులు లత భాగ్య సరస్వతి నల్లమ్మ ఆదినారాయణ భూపాల్ ఆదిలక్ష్మి పాల్గొనడం జరిగింది.

# బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీ ఎన్. మాధవ్ తో కలిసి చింతలపూడి నియోజకవర్గంలోని సొసైటీల లో అధికారాలు కల్పించాలని కోరిన చింతలపూడి నియోజకవర్గ బిజెపి నాయకులు.

**ఏలూరు జిల్లా :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో నూతన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారితో చింతలపూడి అసెంబ్లీ కన్వీనర్ ఏసు వరప్రసాద్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో సొసైటీలను కూటమిలో భాగంగా బిజెపి కు కూడా ఇచ్చే విధంగా మాట్లాడాలని తెలియజేశారు చింతలపూడి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మాధవ్ గారు తగు సూచనలు చేయడం జరిగింది, చింతలపూడి మండలం తిమిరెడ్డిపల్లి బీజేపీ గ్రామ సర్పంచ్ గంగవల్లి శ్యామ్ శేఖర్ పివిఎన్ మాధవ్ గారితో మాట్లాడుతూ కేంద్రం నుండి విడుదలైన ఆర్థిక సంఘం నిధులు



పంచాయతీలకు రాష్ట్ర ఎన్ డి ఏ ప్రభుత్వం తో మాట్లాడి పంచాయతీలకు ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించామని గంగవల్లి శ్యామ్ శేఖర్ తెలియజేశారు పైన తెలిపిన వాటికి రాష్ట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సానుకూలంగా స్పందించడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ ప్రసాద్ బిజెపి పార్టీ సర్పంచ్ గంగవల్లి శ్యామ్ శేఖర్. బిజెపి జిల్లా ముస్లిం మైనారిటీ జనరల్ సెక్రెటరీ మీర్ జాఫర్ అలి. మరియు బొంకూరి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి

**ఏలూరు, :**అభివృద్ధి అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబే గుర్తొస్తారని రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఉన్న ప్రతి కార్యకర్తకీ న్యాయం చేసేందుకు కూడా టిడిపి అధినేత చంద్రబాబు ఆలోచన చేస్తూ వస్తున్నారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏలూరు అమీనాపేటలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రజలు, పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలకు ప్రజాప్రతినిధులంతా అందుబాటులో ఉండాలనే ఆకాంక్షతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి చెందేందుకు అవసరమైన ఆస్కారాలను, అవకాశాలను మరింత పెంచుకుంటూ ప్రభుత్వాధినేతలు ముందుకెళ్తున్నారన్నారు. ఇదేక్రమంలో సుమారు 20వేల కోట్ల రూపాయల భారీ అంచనాలతో పరిశ్రమల స్థాపనపై కూడా దృష్టిసారించారన్నారు. దీనిద్వారా



మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని అభిప్రాయపడిన మంత్రి,,, ఇందుకు ప్రజాచైతన్యమెంతో అవసరమన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజల మన్ననలు పొందేలా, సుస్థిరపాలనే ధ్యేయంగా పనిచేస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయానికి తగ్గట్టుగా కార్యకర్తలంతా సమిష్టగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్ని చైతన్య వంతుల్ని చేయాల్సిన గురుతర బాధ్యతల్ని కార్యకర్తలు సమర్ధ వంతంగా నిర్వహించాలని సూచించారు. అప్పుడే అనుకున్న సుస్థిరాభివృద్ధి లక్ష్యం నెరవేరుతోందని ఎమ్మెల్యే చంటి అభిప్రా యపడ్డారు. ఇదేసమయంలో వైసిపిపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసుల నుండి బయట పడేందుకు మాత్రమే వైసిపి నేతలు రోడ్లపైకి వస్తున్నారనీ ఆయన విమర్శించారు. అటువంటి వారిని ప్రజలెవ్వరూ మరోసారి నమ్మొద్దని ఎమ్మెల్యే చంటి హితవు పలికారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ గత ఏడాదికాలంగా అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భం గా సిఎం సహాయ నిధి చెక్కులను పలువురికి మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. అలాగే తన సొంతనిధులతో ఎమ్మెల్యే బడేటి చంటి ఒక మహిళకు తోపుడు బండిని అందజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మరడాని రంగారావు, ఏపి ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, పార్టీ పరిశీలకులు మీరా ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళ పల్లి పార్థసారధి, డిప్యూటీ మేయర్ వందనాల దుర్గాభవానీ, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కో – ఆప్షన్ సభ్యులు ఎస్ఎమ్మార్ పెదబాబు, నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, బెల్లపుకొండ కిషోర్, వందనాల శ్రీనివాస్, ఈతకోట శ్రీనివాసరావు, ఆర్నేపల్లి తిరుపతి, టిడిపి సెక్రెటరీ రెడ్డి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ నాయుడు సోము, డివిజన్ ఇంచార్జ్ గుడిపూడి రవి, తదితరులు పాల్గొన్నారు...

# గుర్తు తెలియని వ్యక్తిని ప్రాణాలు కాపాడిన జై భీమ్ రామాంజనేయులు

**అనంతపురం :**25 తేదీన ఉదయం దాదాపు 8 గంటల సమయంలో ఎగువపల్లి నేషనల్ హైవే పక్కన ఉన్నటువంటి ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో జై భీమ్ రామాంజనేయులు నేను దినచర్యలో భాగంగా వాకింగ్ చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి నా దగ్గరకు వచ్చి రైల్వేటేషన్ కు ఎట్లా వెళ్లాలి రైలు పట్టాలు ఎక్కడ ఉన్నాయని అని దుఃఖంతో బాధపడుతూ అడిగాడు అప్పుడు నేను కల్లూరుకి వెళ్లి రైల్వేటేషన్ రైల్వే స్టేషన్ దగ్గర అవుతది అని చెప్పిన కూడా బాధపడుతూ రైలు పట్టాల వైపు వెళ్తున్నాడు. నాకు అనుమానం వచ్చి నీ సమస్య ఏంటి అని నేను అడ్డుపోగా నా నుంచి తప్పించుకొని రైలు పట్టాలు పైన తలపెట్టి పడుకున్నాడు. అప్పుడు నేను అక్కడే ఉన్నటువంటి ఇస్తరాకులు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఇద్దరు యువకులని పిలవగా వారు కూడా రాలేదు. అయితే నేను 100 కి ఫోన్ చేసి. తర్వాత పరుగుతో అతని దగ్గరికి వెళ్లి పట్టాల నుంచి బయటికి లాక్కొని వచ్చి మాటలతో కన్వీస్ చేసుకుంటూ వివరాలు అడగగా నాది నంద్యాల నేను నా భార్య ఉపాధి కోసం అనంతపూర్ కి వచ్చినాము నా భార్య ట్రైన్లో నుంచి దుంకింది అందుకే నేను కూడా చనిపోతాను అని నాతో చెబుతున్నాడు ఇవన్నీ గమనించిన నేను అతన్ని పెట్రోల్ బంకు దగ్గర వరకు పిలుచుకొచ్చి పోలీసు వారు వచ్చేంతవరకు అతని దగ్గరే ఉండి అతను ప్రాణాలు కాపాడి. ఉద్యమాలే కాదు ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న వ్యక్తులను కూడా కాపాడగలమని నిరూపించారు జై భీమ్ రామాంజనేయులు ఈ సందర్భంగా గార్లదిన్నె పోలీసు వారికి అప్పజప్పడం జరిగినది. అలాగే నేను డయల్ 100 ఫోన్ చేసిన వెంటనే గార్లదిన్నె ఎస్సై గౌస్ స్పందించి దగ్గరలో ఉన్నటువంటి కానిస్టేబుల్ మహబూబ్ బాషాను మరియు కల్లూరు బుడగ జంగాల నాయకుడు బాబయ్యను పంపించినందుకు గార్లదిన్నె పోలీసు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఒక వ్యక్తి ప్రాణాలు





కాపాడిన వ్యక్తిగా సంతోషం వ్యక్తం చేశారు

# హంద్రీనీవా ఎత్తిపోతల పథకం ద్వారా మొత్తం 77 చెరువులకు సాగు మరియు త్రాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేసే ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది

**పత్తికొండ :**ఈ కార్యక్రమంలో గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు లిశ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పత్తికొండ శాసనసభ్యులు కె.యి. శ్యాంబాబు హాజరై నీటిని విడుదల చేశారు. డోన్, పత్తికొండ నియోజకవర్గాల్లోని 77 చెరువులకు సాగు, త్రాగునీటి విడుదల ద్వారా స్థానిక రైతులకు సాగు అవసరాలు తీర్చబడి, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి కొరతకు ముగింపు పలికే అవకాశం ఏర్పడిందని నాయకులు పేర్కొన్నారు.



# పేదరికాన్ని నిర్మూలించడమే పి4 విధాన లక్ష్యం

**సహాయం చేసే పెద్ద మనస్సు వారు ముందుకు రావాలి**

**ఎమ్మెల్యే పార్థసారథి మరియు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోని :** పేదరికాన్ని నిర్మూలించడమే పీ-4 (ప్రభుత్వ-ప్రైవేట్-ప్రజల-భాగస్వామ్య) వ్యవస్థ లక్ష్యమని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆదోని పట్టణం లోని దానిష్ హాల్ నందు స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి4 (ప్రభుత్వ- ప్రైవేటు- ప్రజల-భాగస్వామ్య) విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి. పార్థసారథి, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, డి.ఎస్.పి హేమలత, ఎంపీపీ దానమ్మ, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తహశీల్దార్ రమేష్, ఎంపీడీవో జనార్ధన్, అధికారులు, ఇతర ప్రజాప్రతి నిధు లు, సంఘాల సభ్యులు, ఎన్జీఓ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ ....స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి4 విధాన కార్యచరణలో భాగంగా ఆర్థిక అంశాలలో పి4 విధానాన్ని ప్రవేశపెట్టి నియోజకవర్గం అభివృద్ధి చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. సమాజంలో పేదలు, నిరుపేదలు, మధ్యతరగతి, ఉన్నత వర్గాలవారు ఉంటారని... అట్టడుగున ఉన్న 10 శాతం నిరుపేదలను ఉన్నత స్థాయిలో ఉన్న 20 శాతం సంపన్నులు వ్యక్తిగతంగా కాని, కుటుంబ పరంగా, సామాజిక పరంగా ఏ విధంగా సహాయ సహకారాలు అందించగలరో సంబంధిత వ్యక్తులు/సంస్థలు ముందుకు వస్తే పి4 విధానంలో భాగస్వాములను చేస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. ఆదోని నియోజకవర్గం నుంచి దిగువ దారిద్య రేఖకు ఉన్న 6,600 కుటుంబాలను గుర్తించామని అందులో రూరల్ నందు 3,300 అర్బన్ 3,300 కుటుంబాలను గుర్తించామని వాటిలో ఇప్పటి వరకు 1,800 బంగారు కుటుంబాలను 450 మార్గదర్శులు ఉన్నారని తెలిపారు. సమాజంలో సహాయం చేసే మనసు ఉన్న చాలా మంది ఉన్నారని వారు ఈ యెక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ఆర్థిక,సామాజిక , నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆదోని శాసన సభ్యులు డా. పి. పార్థ సారథి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలన దిశగా ప్రవేశపెట్టిన పి-4 (ప్రభుత్వం %-% ప్రైవేట్ %-% ప్రజలు - భాగస్వామ్యం) విధానం గొప్ప నిర్ణయం అని అభివర్ణించారు. ఆదోని నియోజకవర్గంలో దిగువ దారిద్ర్య రేఖకు లోబడి ఉన్న 6,600 కుటుంబాలను అధికారులు గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ కుటుంబాలను 'బంగారు కుటుంబాలు'గా పిలుస్తూ, సామాజిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రభు త్వ పథకాలతో పాటు మార్గదర్శకులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు

# మద్యం కుంభకోణం కేసులో త్వరలో పెద్ద తలకాయలు అరెస్టు అవుతాయి

**సిట్ అన్ని ఆధారాలతోనే ముందుకు వెళ్తోంది.ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అనంతపురం :** 13వ డివిజన్ ఉమా నగర్ లో ఎమ్మెల్యే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలుఇంటింటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యేప్రజల నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి స్పందనసంక్షేమ పథకాలు అందిస్తున్న తీరుపై హర్షంస్థానికంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన కాలనీవాసులుదేశ చరిత్రలో ఎవరు చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు రాష్ట్రంలో అభివృద్ధి చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకుల విమర్శలుప్రజల్లో ఎక్కడ మాకు మంచి పేరు వస్తుందన్న ఆందోళన వారిలో ఉంది గతంలో ఎవరు చేయని విధంగా మద్యం కుంభకోణం చేశారుఇందులో కింది స్థాయి నుంచి అధికారులు, మిథున్ రెడ్డి వరకు అంతా అరెస్టు అవుతున్నారుఈ కేసులో కొందరు అప్రూవర్ గా మారుతున్నారు త్వరలో పెద్ద తలకాయలు కూడా అరెస్టు అవుతాయిజైలుకు వెళ్లినా కూడా మిథున్ రెడ్డి దొర లాగానే వ్యవహరిస్తున్నాడుకోర్టు ఇచ్చిన ఆదేశాలను తప్పకుండా జైలు అధికారులు పాటిస్తారురెడ్ బుక్ అమలు చేసి ఉండి ఉంటే పరిస్థితి వేరే లాగా ఉండేది జగన్ రెడ్డి ఒక మానవత్వం లేని నాయకుడుఅందుకే ఒక వ్యక్తి తన వాహనం టైర్ కింద పడ్డా.శవాన్ని పక్కకు తోసి పర్యటన సాగించాడు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# ఐలా పరిధిలో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- ఐలా ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన**





**పటాన్ చెరు** :పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామని పటాన్ చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు ఐలా ప్రతినిధులు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులు, ఐలా ప్రతినిధులతో కలిసి పటాన్ చెరు పట్టణ పరిధిలోని ఐలా పారిశ్రామికవాడలో పర్యటించారు. ప్రధానంగా పరిశ్రమలకు తాగునీటి సౌకర్యం లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో ఈదురు గాలుల మూలంగా విద్యుత్ లైన్లు తెగిపోవడం మూలంగా విద్యుత్ సరఫరాకు ఆటంకాలు ఎదురవుతున్నాయని,నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటితో పాటు పారిశ్రామిక వాడలో నూతన రహదారుల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ పారిశ్రామికవాడలో నూతన విద్యుత్ లైన్లతో పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అనుగుణంగా లైన్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో డిఈ భాస్కర్ రావు ను ఆదేశించారు. అతి త్వరలో హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి పరిశ్రమకు మంచినీటి కనెక్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమలలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పారిశ్రామిక వేత్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కర రావు, ఐలా ప్రతినిధులు రంజిత్, సురేందర్, పాల్గొన్నారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో భూక్య విజయ్ నాయక్ కి పీహెచ్ డీ



**పటాన్ చెరు :**ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతం గా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి భూక్య విజయ్ నాయక్ ని డాక్టరేట్ వరించింది. పర్యావరణ అనుకూల మాత్రికలలో ఎంచుకున్న ఔషధాల %బాజ-మీ/మీ% పరిమాణీకరణ, లక్షణీకరణ, స్థిరత్వం కోసం పర్యావరణ అనుకూల విశ్లేషణ వ్యూహాలు, %బాఎణ% అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గాప్రసాద్ బేడా శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ విజయ్ అధునాతన %ఖణాజ-మీ/మీ ఖఆ ణాజ-మీ/మీ% పద్ధతులను ఉపయోగించి ఇక్సాజోమిబ్ సిట్రేట్, పనోబినోస్టాట్, ప్రసుగ్రెల్ వంటి క్లిష్టమైన ఔషధాల క్షీణత ఉత్పత్తుల (డీపీలు) వర్గీకరణపై దృష్టి సారించినట్టు తెలిపారు. ఆయన అధ్యయనంలో సిటాగ్లిప్టిన్, ఇర్బెసార్టన్ యొక్క ఏకకాల పరిమాణీకరణ కూడా ఉందన్నారు. ఎంఆర్ఎం (బహుళ ప్రతిచర్య పర్యవేక్షణ) విధానం, ప్రోటీన్ అవక్షేపణ వెలికితీత (పీపీఈ) పద్ధతులను ఉపయోగించి, డాక్టర్ విజయ్ పరిశోధన కేవలం 50'%శ్రీ% ప్లాస్మాతో నమూనాలను విజయవంతంగా ప్రాసెస్ చేసినట్టు తెలిపారు. ఫార్మకోకైనెటిక్ అధ్యయన భాగం సిటాగ్లిప్టిన్ (ఎస్టీజీ) ఇర్బెసార్టన్ (ఐఆర్బీ) యొక్క ప్లాస్మా గాఢత-సమయ ప్రొఫైల్ ను సమర్థవంతంగా విశ్లేషించిందన్నారు. పర్యావరణ స్పృహతో కూడిన విశ్లేషణాత్మక వ్యూహాల యొక్క వాస్తవ-ప్రపంచ అనువర్తనాలను ఈ అధ్యయనం ప్రదర్శించినట్టు తెలియజేశారు. డాక్టర్ విజయ్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్.కుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు పేర్కొన్నారు. స్థిరమైన ఔషధ పరిశోధనకు డాక్టర్ భూక్య విజయ్ నాయక్ చేసిన అత్యుత్తమ కృషిని వారు ప్రశంసిస్తూ, హృదయపూర్వక అభినందనలు తెలియజేసినట్టు వివరించారు.

# గణేష్ గడ్డ దేవస్థానమునకు రెగ్యులర్ ఈఓను నియమించాలి

**- సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి.నాగేశ్వరరావు**

**- సిపిఎం పటాన్ చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్ కు వినతి**



**పటాన్ చెరు** :స్వయంభుగా వెలిసి దినదిన అభివృద్ధి చెందుతున్న గణేష్ గడ్డ దేవస్థానంకు రెగ్యులర్ ఈఓను నియమించాలని సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పటాన్ చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి జి.వివేక్ వెంకట్ స్వామిని హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ... పారిశ్రామిక ప్రాంతంలోని రుద్రారం శివారులో గల గణేష్ గడ్డ దేవాలయం గత 20 సంవత్సరాలుగా వేగంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు దర్శనం కోసం వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారన్నారు. ఇప్పటికే దేవాలయం విస్తరణ పనుల్లో భాగంగా రాజగోపురం పనులు కొనసాగుతున్నాయని, దేవాలయానికి రెగ్యులర్ ఈఓ లేకపోవడంతో దేవాలయ పనులలో పర్యవేక్షణ కరువైందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఇంచార్జ్ ఈఓ నెలకు ఒకసారి మాత్రమే దేవాలయాన్ని తమ విధుల నిర్వహణ కోసం వస్తున్నారని, నిత్యం వేలాదిమంది వచ్చే భక్తులు,అర్చకుల సమస్యలు వినేవారు కరువయ్యారని వాపోయారు. దేవాలయం 27 ఎకరాలలో విస్తరించి ఉన్నప్పటికీ పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. గత రెండు సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా స్వామివారి లడ్డు వేలం పాటలో పాడిన డబ్బులు నేటికీ గణేష్ దేవస్థానం హుండీలో జమకాకపోవడం దారుణమన్నారు. లడ్డు వేలం పాటలో పాడిన డబ్బులు డిపాజిట్ చేయని వారిని కూడా ఏరకంగా పాలకమండలిలో స్థానం కల్పిస్తున్నారని ప్రశ్నించారు. 797, 798 సర్వే నెంబర్లలో దేవస్థానమునకు చెందిన నాలుగు ఎకరాల భూమిని సాయి సూర్య డెవలపర్స్ సంస్థ కబ్జా చేస్తున్న ప్రస్తుతమున్న ఈఓ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే రెవెన్యూ వారితో సమగ్రమైన సర్వే చేయించి గణేష్ దేవస్థానముకు సంబంధించిన నాలుగు ఎకరాల భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. గణేష్ దేవస్థానం అభివృద్ధికి అందుబాటులో ఉండి చూసుకునే రెగ్యులర్ ఈఓను నియమించాలని, భక్తులకు అసౌకర్యంగా ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రిని ఈ సందర్భంగా కోరారు.

# తాడపత్రి ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ నూతన చీఫ్ మేనేజర్ కృష్ణ గుప్తాని మర్యాదపూర్వకంగా కలిసిన పీఎం రామాంజనేయులు



**తాడిపత్రి :** తాడిపత్రి ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ నూతన సిప్ మేనేజర్ కృష్ణ గుప్తాని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పిఎమ్ రామాంజ నేయులు మరియు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాలువా కప్పి పూల మాలతో సత్కరించిన. ఏపీ ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షులు పీఎం రామాంజనేయులు. అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలైన. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు. సబ్సిడీ రుణాలు మరియు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర రుణాలు. అర్హతను బట్టి రుణాలు మంజూరు చేయాలని కోరిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాదిగ మహాశక్తి ఎమ్మార్పీఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డబ్బే. రవి. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి తెల్లబండ్ల ఓబయ్య సుబ్బరాయుడు. రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి. చిన్న బాలరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వికసించిన బ్రహ్మ కమలం



**అమీన్ పూర్** :అమీన్ పూర్ పట్టణంలోని బీరంగూడలో బ్రహ్మ కమలం వికసించి స్థానికులను ఆకర్షించింది. బీరంగూడ జవహర్ నగర్ కాలనీలో ఉండే రమాదేవి ఇంట్లో ఉన్న బ్రహ్మ కమలం చెట్టుకు గురువారం రాత్రి మూడు పువ్వులు వికసించాయి. శుక్రవారం ఉదయం స్థానికులు ఆ పుష్పాలను చూసేందుకు వచ్చారు. కుటుంబ సభ్యులు ఆ పుష్పాలకి పూజలు నిర్వహించారు. బ్రహ్మ కమలం పుష్పాలు అరుదుగా వికసిస్తాయని స్థానికులు తెలిపారు.

# నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

**- రూ.2 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్**



**పటాన్ చెరు :**నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, పాండు, కాశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ భాగీదారి న్యాయ సమ్మేళనంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి




**రామచంద్రాపురం :**ఓబీసీల హక్కుల సాధన కోసం ఢిల్లీలో నిర్వహించిన భాగీదారి న్యాయ సమ్మేళనంలో పాల్గొనేందుకు టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నేతలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం కోసం ఓబీసీల పాత్రను గుర్తించి, వారికి రాజకీయం, ప్రభుత్వ విధానాల్లో సమాన హక్కులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ (చిన్నా) ముదిరాజ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మవీన్ గౌడ్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదడుకు మేత

భూమిపై ఉన్న జీవకోటిలో మనిషిని ప్రత్యేకంగా నిలిపేది.. అతని మెదడు మాత్రమే! తనకున్న అదనపు అర్హత.. అతని తెలివితేటలే! వాటి సాయంతోనే.. అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని చూపుతున్నాడు. ఈ క్రమంలో మనిషి మనుగడలో 'మెదడు' కీలకంగా మారుతున్నదిబ్రెయిన్‌ను నిత్యం పనిచేయిస్తూనే ఉండాలి. అప్పుడే దానిలో కొత్తకొత్త కనెక్షన్లు పుట్టుకొస్తాయి. కాబట్టి.. ఎప్పుడూ ఏదో ఒకటి చదువుతూ ఉండండి. క్రాస్‌వర్డ్స్, సుడోకు లాంటి ఫజిల్స్‌ను పూర్తిచేయడం, చదరంగా ఆడటం, వేరే భాష నేర్చుకోవడం.. ఇలా సరికొత్త సమాచారంతో మీ మెదడు కుస్తీ పడేలా చూసుకోండి.క్రమంతప్పని వ్యాయామం.. మీ శరీరంతోపాటు మెదడునూ కాపాడుతుంది. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడిస్తే.. మెదడుకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుంది. ఇది బ్రెయిన్‌లో కొత్త న్యూరాన్ల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. వ్యాయామంతో రక్తపోటు, ఒత్తిడి కూడా తగ్గుతుంది.భోజనంలో అన్నిరకాల పదార్థాలు ఉండేలా చూసుకోండి. ఆకుకూరలు, బెర్రీలు, గింజలు, చేపలు, బీన్స్‌ను ఎక్కువగా తీసుకోండి. ఇవన్నీ మెదడు ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఒమేగా-3, ఫోలేట్, యాంటి ఆక్సిడెంట్లను అందిస్తాయి.రక్తపోటును అదుపులో ఉంచుకోండి. ముఖ్యంగా, మధ్య వయస్కులలో అధిక రక్తపోటు.. చిత్తవైకల్య ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి, బరువును నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ఆహారంలో ఉప్పును తగ్గించుకోండి.ఇక ధూమపానం, మద్యపానం కూడా మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగాకులో ఉండే నికోటిన్, మద్యంలో ఉండే కెఫీన్.. రక్త నాళాలపై ప్రభావం చూపుతాయి. వీటిని పక్కన పెట్టేస్తే.. బ్రెయిన్ బాగుంటుంది.భావోద్వేగాలతోపాటు నిద్రనూ జాగ్రత్తగా చూసుకోండి. ఆందోళన, నిరాశ, అలసట, దీర్ఘకాలిక నిద్రలేమి.. ఏకాగ్రతతోపాటు జ్ఞాపకశక్తినీ దెబ్బతీస్తాయి. మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజూ ఏడు నుండి తొమ్మిది గంటలపాటు కంటినిండా నిద్రపోండి.తలకు గాయం కాకుండా కాపాడుకోండి. ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు, క్రీడల సమయంలో తలకు దెబ్బతగలకుండా.. హెల్మెట్ ధరించండి. ఇలాంటి ఆరోగ్యకరమైన అలవాట్లు.. మెదడును సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచుతాయి.

# హల్క్ హొగన్ మరణం

## గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి

ఆగ్నేయాసియాతోపాటు ప్రపంచవ్యాప్తంగా రెజ్లింగ్ అభిమానులకు బిగ్ షాక్. ప్రొఫెషనల్ రెజ్లింగ్‌లో కొత్త చరిత్ర సృష్టించిన లెజెండరీ రెజ్లర్ హల్క్ హొగన్ 71 ఏళ్ల వయసులో మరణించారు. ఫ్లోరిడా, క్లియర్‌వాటర్‌లోని తన నివాసంలో గుండెపోటు (కార్డియాక్ అరెస్ట్) రావడంతో ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూనే ఆయన మరణించినట్టు అంతర్జాతీయ మీడియాలో చెబుతోంది. ఈ ఘటన రెజ్లింగ్ ప్రపంచాన్ని విషాదంలో ముంచెత్తింది. ఆయన అభిమానులను షాక్‌కి గురయ్యారు. హల్క్ హొగన్ గత కొన్ని నెలలుగా ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్నారని వార్తలు వచ్చాయి. మే 2025లో ఆయన గొంతు, మెడకు సంబంధించిన శస్త్రచికిత్స (ఫోర్-లెవల్ ఎంటీరియర్ సెర్వికల్ డిస్కెక్టమీ అండ్ ఫ్యూషన్) చేయించుకున్నారు. ఈ శస్త్రచికిత్స ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపింది. అయినప్పటికీ ఆయన కోలుకుంటున్నారని కుటుంబం ప్రకటించింది. ఇటీవల ఆయన కోమాలో ఉన్నారని రుమర్లు వచ్చినప్పటికీ, ఆయన భార్య స్కై డైలీ ఈ ఆరోపణలను ఖండించారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా "ఆయన కోమాలో లేరు, ఆయన గుండె చాలా స్ట్రాంగ్‌గా ఉంది. కోలుకుంటున్నారు" అని ప్రకటించారు. ఇంతలో ఆయన మరణించారనే వార్త అభిమానుల్లో నిరాశను కలిగించింది. హల్క్ హొగన్ అసలు పేరు టెర్రీ యూజీన్ బోలియాగా .1953 ఆగస్టు 11న అమెరికా జార్జియా రాష్ట్రంలోని ఆగస్టాలో జన్మించారు. రెజ్లింగ్ రంగంలోకి అడుగుపెట్టిన తర్వాత ఆయన "హల్క్ హొగన్" అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. 1970ల నాటికి ఆయన రెజ్లింగ్‌లో తన ప్రత్యేక శైలితో ఆకట్టుకున్నారు. 1980లలో ఆయన "హల్కమేనియా" అనే ఉత్సాహభరితమైన స్టోరీని క్రియే చేశారు.



రెజ్లింగ్‌ను ప్రపంచవ్యాప్త క్రీడగా మార్చారు. ఆయన ఎరుపు, పసుపు రంగుల డ్రెస్‌లు, హ్యాండిల్‌బార్ ముస్తాచ్,అనే ప్రసిద్ధ డైలాగ్‌తో అభిమానులను మంత్రముగ్ధులను చేశారు.హల్క్ హొగన్ రెజ్లింగ్ రంగంలో అనేక రికార్డులను సృష్టించారు. హల్క్ హొగన్ ఏడు సార్లు ఛాంపియన్‌షిప్ గెలిచారు. మొదటి తొమ్మిది రెజ్ల్‌మేనియా ఈవెంట్‌లలో ఎనిమిదిసార్లు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆయన ఆండ్రే ది జెయింట్, రాండీ సేవేజ్, ది రాక్ వంటి లెజెండ్‌లతో పోరాడిన విషయం రెజ్లింగ్ చరిత్రలో ప్రత్యేకమైనది. 1996లో ఆయన తన "హాలీవుడ్ హల్క్ హొగన్" పేరుతో న్యూ వరల్డ్ ఆర్డర్యాక్షన్‌ను స్థాపించి, తన కెరియర్‌లో కొత్త అధ్యాయం ప్రవేశపెట్టారు. ఈ మార్పు రెజ్లింగ్ రంగంలో భారీ మలుపు తిప్పింది. రెజ్లింగ్ బయోండ్: సినిమాలు మరియు టీవీరెజ్లింగ్‌తోపాటు హల్క్ హొగన్ హాలీవుడ్‌లోనూ తన గుర్తింపు సాధించారు. 1982లో వచ్చిన "రాకీ III" సినిమాలో థండర్‌లిప్స్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకర్షించారు. "నో హోల్డ్స్ బార్డ్", "సబర్బన్ కమాండో", "మిస్టర్ నానీ" వంటి సినిమాల్లో నటించిన ఆయన, తన రెజ్లింగ్ బలాన్ని సినిమాల్లోనూ ప్రదర్శించారు. "హొగన్ నోస్ బెస్ట్" అనే రియాలిటీ టీవీ షోలో తన కుటుంబంతో కలిసి పాల్గొనడం ద్వారా ఆయన ప్రజల మదిలో మరింత స్థిరపడ్డారు. ఈ షో 2005 నుంచి 2007 వరకు ప్రసారం అయ్యింది. హల్క్ హొగన్ తన రెజ్లింగ్ కెరియర్‌లో అనేక విధాలుగా గాయపడ్డారు. ఇవి ఆయన ఆరోగ్యంపై ఎక్కువ ఒత్తిడి తీసుకొచ్చాయి. గత దశాబ్దంలో ఆయన 25 శస్త్రచికిత్సలు చేయించుకున్నారని ఆయన ఒకసారి వెల్లడించారు. అయినా తన ఆరోగ్య సమస్యలను అధిగమించి రెజ్లింగ్ రంగంలో తిరిగి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. 2025లో రియల్ అమెరికన్ ఫ్రీస్టైల్ రెజ్లింగ్ అనే కొత్త వెంచర్‌ను ప్రారంభించి, దాని కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ క్రీడను ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఆయన ఆసక్తి చూపించారు. హల్క్ హొగన్ మరణించిన రోజున ఉదయం, ఫ్లోరిడాలోని నివాసానికి అత్యవసర సేవల విభాగాలు చేరుకున్నాయి. గుండెపోటు రావడంతో ఆయనను స్ట్రెచర్‌పై ఆస్పత్రికి తరలించగా, అక్కడ ఆయన మరణించినట్టు నిర్ధారణ అయ్యింది.



# చరిత్ర సృష్టించిన కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్

చెస్ ప్రపంచ కప్‌లో భారత్ చరిత్ర సృష్టించింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకున్న మొదటి భారత క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. ఫైనల్ చేరిన రెండో భారత క్రీడాకారిణిగా తెలుగు తేజం, గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి నిలిచింది. అంతకు ముందు ఫిడె చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి ప్రవేశించిన తొలి భారత క్రీడాకారిణిగా కోనేరు హంపి చరిత్ర సృష్టించగా, ఈ జాబితాలో రెండో క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. భారతదేశానికి చెందిన గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఫిడే చెస్ ప్రపంచ కప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం రాత్రి జరిగిన సెమీ-ఫైనల్ టై బ్రేక్‌లో చైనాకు చెందిన టింగ్‌జీ లేయిని ఓడించి కోనేరు హంపి ఫైనల్లోకి ప్రవేశించింది. ఈ విజయంతో కోనేరు వచ్చే ఏడాది జరగనున్న కాండిడేట్స్ టోర్నమెంట్‌కు నేరుగా అర్హత సాధించారు. ఫైనల్లో భారత్‌కే చెందిన దివ్య దేశ్‌ముఖ్‌తో హంపి తలపడనుంది.చెస్ ప్రపంచకప్‌లో రెండో సెమీఫైనల్ భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, చైనాకు చెందిన టింగ్‌జీ లేయి మధ్య జరిగింది. అయితే ఈ సెమీఫైనల్‌లో 2 క్లాసికల్ లెగ్‌లు డ్రాగా ముగియడంతో ఫలితాన్ని తేల్చడానికి టై బ్రేక్ నిర్వహించాల్సి వచ్చింది. గురువారం రాత్రి జరిగిన టైబ్రేక్‌లో చైనా క్రీడాకారిణి టింగ్‌జీని 5-3 తేడాతో ఓడించి కోనేరు హంపి ఫైనల్‌కు చేరుకుంది. చెస్ వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరడం ఆమెకు ఇదే తొలిసారి. ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. తొలిసారి ఇద్దరు భారత క్రీడాకారిణులు ఫైనల్ చేరుకున్నారు. తెలుగు తేజం, భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, 19 ఏళ్ల టీనేజ్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్లో తలపడనున్నాయి. FIDE మహిళల చెస్ ప్రపంచ కప్ ఫైనల్ చేరుకున్న తొలి భారత క్రీడాకారిణి దివ్య. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి సైతం ప్రపంచ ఛాంపియన్, మాజీ ఛాంపియన్లను ఓడించి ఫైనల్ చేరింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్లో ఇద్దరు భారత క్రీడాకారిణులు తలపడనుండటంతో ప్రపంచం దృష్టి వీరి ఫైనల్ మ్యాచ్‌పై పడింది.



# పేసర్ యశ్ దయాళ్‌పై పోక్సో కేసు నమోదు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేసర్ యశ్ దయాళ్ మరో వివాదంలో చిక్కుకున్నాడు. క్రికెట్‌లో కెరీర్ చూపిస్తానని నమ్మించి రెండేళ్లుగా యశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని రాజస్థాన్‌కు చెందిన ఓ యువతి ఆరోపించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజస్థాన్‌లోని సంగనేర్ పోలీస్ స్టేషన్‌లో యశ్ దయాళ్‌పై పోక్సో కేసు నమోదైంది. దీంతో యశ్ దయాల్ మరోసారి చిక్కుల్లో పడ్డాడు.జైపుర్‌లో తొలిసారి తాను యశ్ దయాళ్‌ను కలిసినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో వెల్లడించింది. క్రికెట్ కెరీర్‌లో సలహాలు ఇస్తానంటూ సీతాపురలోని ఓ హొటల్‌కు తనను పిలిచి అక్కడ లైంగిక దాడికి పాల్పడినట్లు పేర్కొంది. ఆ తర్వాత నుంచి బ్లాక్ మెయిల్ చేస్తూ రెండేళ్ల పాటు తనపై పలుమార్లు అత్యాచారం చేసినట్లు ఆరోపించింది. లైంగిక వేధింపులు మొదలైనప్పుడు బాధితురాలి ఏజ్ 17 ఏళు కావడంతో పోక్సో చట్టం కింద యశ్ దయాళ్‌పై సంగనేర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కాగా, వరుస లైంగిక ఆరోపణల కారణంగా యశ్ దయాల్ క్రికెట్ కెరీర్ ప్రశ్నార్థకం అయ్యింది.




ఆరోపణలు నిజమని తేలితే అతడికి కనీసం పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశాలు ఉన్నాయి.ఇప్పటికే ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్‌కు చెందిన ఓ యువతి జూన్‌లో యశ్ దయాళ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది. గత ఐదేళ్లుగా యశ్ తనతో రిలేషన్ షిప్‌లో ఉన్నాడని చెప్పింది. కాబోయే కోడలు అంటూ ఇంట్లో పరిచయం చేసి ఆ తర్వాత శారీరకంగా, మానసికంగా హింసకు గురిచేశాడని చెప్పింది. కొంతకాలం తర్వాత యశ్‌కు ఇతర అమ్మాయిలతో సంబంధాలున్నాయని తెలిసిందని వెల్లడించింది. ఈ క్రమంలో గాజియాబాద్‌లోని ఇందిరాపురం పోలీస్ స్టేషన్లో యశ్ దయాళ్‌పై బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు దయాళ్‌పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.అయితే తనపై వచ్చిన లైంగిక ఆరోపణలను ఖండించాడు యశ్ దయాళ్. అనంతరం అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సిద్ధార్థ వర్మ, జస్టిస్ అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం యశ్ దయాళ్‌ను అరెస్టు చేయకుండా స్టే విధించింది. అడ్వకేట్ జనరల్‌ను కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది.కాగా, కెరీర్‌లో నిలదొక్కుకుంటున్న సమయంలో వరుసగా యశ్ దయాళ్‌పై వరుసగా లైంగిక ఆరోపణలు వస్తున్నాయి. ఈ కేసులు అతడి క్రికెట్ కెరీర్‌ను దెబ్బతిసే అవకాశం ఉందని కొందరు క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో 2022లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఎంట్రీ ఇచ్చాడు యశ్ దయాళ్. ఆ సీజన్‌లో 11 వికెట్లు తీసి ఫర్వాలేదనిపించాడు. 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున బరిలోకి దిగిన యశ్ తన బౌలింగ్‌తో అదరగొట్టాడు. జట్టులో కీలకమైన బౌలర్‌గా మారిపోయాడు. ఈ సీజన్‌లో మొత్తం 13 వికెట్లు తీసి ఆర్సీబీ టైటిల్‌ను నెగ్గడంలో కీలక పాత్ర వహించాడు. అంతలోనే యశ్ దయాళ్‌పై నెలల వ్యవధిలోనే రెండు సార్లు లైంగిక ఆరోపణలు రావడం గమనార్హం.

# నాలుగో టెస్ట్, రెండో రోజు భారత్ 358 పరుగులకు ఆలౌట్




ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్, రెండో రోజు భారత్ 358 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మాంచెస్టర్ టెస్ట్‌లో మొదటి రోజు రిషబ్ పంత్ గాయపడిన కారణంగా, ఈ రోజు ధ్రువ్ జురేల్ వికెట్ కీపర్ బాధ్యతలు చేపట్టాడు. అయితే అవసరమైతే రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వస్తాడని బీసీసీఐ ముందే చెప్పింది.రెండో రోజు ఆట మొదలైన తరువాత జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి రవీంద్ర జడేజా (20 పరుగులు) వెనుదిరిగాడు. ఈ విధంగా భారత్ టీమ్ 5వ వికెట్ కోల్పోయింది. శార్దూల్ ఠాకూర్ 41 పరుగుల వద్ద (ఆరో వికెట్) ఔట్ అయ్యాడు. దీని తరువాత మొదటి రోజు రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడిన రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చాడు. తరువాత వాషింగ్టన్ సుందర్ (27 పరుగుల) భారీ షాట్ ఆడి క్రిస్ వోక్స్‌కు చిక్కాడు. ఈ విధంగా భారత్ టీమ్ ఏడో వికెట్ కోల్పోయింది. తరువాత వచ్చిన అన్షుల్ కాంబోజ్ డకౌట్ అయ్యాడు. ఈ క్రమంలోనే రిషబ్ పంత్ అర్ధ శతకం సాధించాడు. అయితే ఆర్చర్ రిషబ్ పంత్‌ను (54 పరుగుల వద్ద) క్లీన్ బౌల్డ్ చేశాడు. బుమ్రా (4 పరుగులు) పదో వికెట్‌గా వెనుదిరిగాడు. దీనితో తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మరోవైపు ఇంగ్లాండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ 5, ఆర్చర్ 3, వోక్స్, డాసన్ చెరో వికెట్ పడగొట్టారు.ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన జాక్ క్రాలీ, డకెట్ దూకుడుగా ఆడారు. బెన్ డకెట్ కేవలం 46 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. మరోవైపు జాక్ క్రాలీ కూడా 73 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అయితే వీరి భాగస్వామ్యాన్ని జడేజా విడదీశాడు. జడేజా వేసిన 32 ఓవర్ చివరి బంతికి స్లిప్‌లో కేఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి జాక్ క్రాలీ (84 పరుగులు) వెనుదిరిగాడు. మంచి దూకుడుతో ఆడిన బెన్ డకెట్ (94 పరుగులు) వద్ద అన్షుల్ కాంబోజ్ వేసిన బంతిని ఆడి వికెట్ కీపర్ జురెల్‌కు క్యాచ్ ఇచ్చాడు. అన్షుల్‌కు టెస్ట్ కెరీర్‌లో ఇదే తొలి వికెట్ కావడం గమనార్హం. రెండో రోజు ఆట ముగిసే సమయానికి జో రూట్ (11 పరుగులు), ఓలీ పోప్ (20 పరుగులు) చేశారు. ఇంగ్లాండ్ రెండో రోజు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. అంటే ఇంగ్లాండ్ ఇంకా 133 పరుగుల వెనుకంజలో ఉంది.నాలుగో టెస్ట్ మొదటి రోజు ఆడుతున్న సమయంలో బంతి బ్యాట్‌కు తగిలిన తర్వాత కుడి పాదానికి బలంగా తాకడంతో రిషబ్ పంత్‌కు గాయమైంది. పాదం బాగా వాయడంతోపాటు రక్తస్రావం కూడా జరిగింది. దీంతో రిషబ్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నడవలేని పరిస్థితుల్లో ఉన్న రిషబ్ పంత్‌ను గోల్ఫ్‌కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. పంత్ 6 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అయితే ఇవాళ అనూహ్యంగా రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు దిగడం, అర్ధ సెంచరీ చేయడం గమనార్హం. మరోవైపు జోఫ్రా ఆర్చర్ లైన్-లెంగ్త్ తో విధ్వంసం సృష్టించాడు. మ్యాచ్ ప్రారంభంలో రాణించినప్పటికీ.. ఆర్చర్ భారత తొలి ఇన్నింగ్స్ లోయర్ ఆర్డర్ లో వికెట్లు తీశాడు. ఆర్చర్ టీమిండియాకు గట్టి షాక్ ఇచ్చాడు. ముఖ్యమైన మూపడు వికెట్లు పడగొట్టాడు. దీంతో టీమిండియాకు భారీ ఎదురుదెబ్బ తగిలిందని చెప్పవచ్చు. రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రాలను అవుట్ చేసి..ఇంగ్లీష్ జట్టుకు ఊపిరిపోశాడని చెప్పవచ్చు. కాలు నొప్పితో బాధపడుతున్నప్పటికీ బ్యాటింగ్ కు వచ్చిన రిషబ్ పంత్ వికెట్ కీలకమైంది. శార్దూల్ ఠాకూర్ ఔట్ అయిన తర్వాత పంత్ బ్యాటింగ్ కు వచ్చాడు. 17 పరుగులు చేశాడు. తన 37 పరుగుల ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లాడు. పంత్ క్రీజులో తన సమయాన్ని ఉపయోగించుకున్నాడు. కాలు నొప్పి ఉన్నప్పటికీ పంత్.. పోరాట స్ఫూర్తితో దూకుడు బ్యాటింగ్ కొనసాగింది. ఆర్చర్ బంతికి పంత్ సిక్స్ కూడా కొట్టాడు.

## అప్పుడు గ్లామర్ సెన్సేషన్ ఇప్పుడు కుందనపు బొమ్మలా



సాధారణంగా తెలుగు సినీరంగంలోకి ఎంతో మంది హీరోయిన్స్ వస్తుంటారు పోతుంటారు. కానీ అందులో కొందరు మాత్రమే స్టార్ స్టేటస్ సంపాదించుకుంటారు. అలాగే పలువురు హీరోయిన్ తక్కువ సినిమాల్లో నటించినప్పటికీ అడియన్స్ హృదయాల్లో నిలిచిపోతుంటారు. అలాంటి వారిలో ఈ హీరోయిన్ ఒకరు. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? ఒకప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ క్రేజీయెస్ట్ బ్యూటీ. తెలుగులో రామ్ పోతినేని, అల్లు అర్జున్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలకు జోడిగా కనిపించి మెప్పించింది. అందం, అభినయంతో మెప్పించినప్పటికీ ఈ బ్యూటీకి అంతగా అవకాశాలు మాత్రం రాలేదు. దీంతో పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమైంది. ఇంతకీ ఈ అమ్మడు ఎవరో తెలుసా..?తనే హీరోయిన్ షీలా కౌర్. స్టైలీష్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పరుగు సినిమాతో తెలుగులో ఫుల్ ఫేమస్ అయ్యింది. అంతకు ముందు చైల్డ్ ఆర్టిస్టుగా దాదాపు 20 సినిమాల్లో నటించింది. ఇక నవదీప్ హీరోగా నటించిన సీతాకోక చిలుక సినిమాతో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత అల్లు అర్జున్ హీరోగా నటించిన పరుగు సినిమాతో స్టార్ స్టేటస్ అందుకుంది. అలాగే మస్కా, అదుర్స్ వంటి చిత్రాలతో మెప్పించింది. గ్లామర్ బ్యూటీగా వెండితెరపై మాయ చేసిన షీలాకు అంతగా అవకాశాలు మాత్రం రాలేదు.

## 'సైయారా' బ్లాక్ బస్టర్ సందీప్‌వంగాకి కృతజ్ఞతలు తెలిపిన దర్శకుడు

బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తున్న చిత్రం సైయారా (%ఋఖఅఋఋతీఋ%). ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. అయితే ఈ సినిమా ఇంతటి విజయం సాధించడం పట్ల టాలీవుడ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగాకి ధన్యవాదాలు తెలిపాడు దర్శకుడు మోహిత్ సూరి. ఈ సినిమాను ప్రమోట్ చేస్తూ సందీప్ రెడ్డి వంగా ఇటీవల ఒక పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. అయితే సందీప్ పోస్ట్ వలన ఈ సినిమా చాలా వరకు రీచ్ అయ్యిందని మోహిత్ తెలిపాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. సైయారా సినిమా హిట్ అవుతుందని మొదట నమ్మిన వ్యక్తి సందీప్ వంగా ఈ సినిమా అనౌన్స్‌మెంట్ వచ్చినప్పుడు నేను పరిచయం లేకున్నా కూడా నా సినిమాపై పోస్ట్ పెట్టి మద్దతును తెలిపాడు. నేను ఎంతో అభిమానించే దర్శకుడు. ఆయన సినిమాలను



తెరకెక్కించే విధానమంటే నాకు చాలా ఇష్టం. నా స్ఫూర్తి ఆయనే. ఏ విషయాన్నైనా నిర్భయంగా చెబుతారు. దాన్ని నేను గౌరవిస్తాను. ఆయన సినిమాలు నిజమైన భావోద్వేగాన్ని నడిపించి, ప్రేక్షకుల హృదయాలను తాకుతాయి. అందుకే ఆయన కథలకు అందరూ కనెక్ట్ అవుతారు. మీలాంటి వారితో ప్రయాణం చేయడం నాకు గొప్ప గర్వంగా, ఆనందంగా ఉంది. ఎప్పటికీ నేను మీ అభిమానినే" అని సందీప్ వంగాకి తన కృతజ్ఞతలు తెలిపాడు మోహిత్ సూరి.ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటువంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది.

## మహేష్ బావ బంగారం ఫ్యామిలీ మ్యాన్‌గా అదుర్స్ అంటున్న నమ్రత సోదరి



సూపర్ స్టార్ మహేష్ బాబు ఎంత బిజీ స్టారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే ఆయన ఎంత పెద్ద స్టార్ హీరో అయినా ఫ్యామిలీకి ఇవ్వాల్సినంత టైం ఇస్తాడు. ఇతర తెలుగు హీరోలతో పోలిస్తే మహేష్ బాబు తన కుటుంబంతో విదేశీ టూర్స్‌కి ఎక్కువగా వెళ్లే వ్యక్తిగా గుర్తింపు పొందారు. సినిమాలు, ఫ్యామిలీ రెండింటినీ సమర్థంగా మేనేజ్ చేస్తూ ఫ్యామిలీ మ్యాన్‌గా పేరు తెచ్చుకున్నాడు. ప్రతి సినిమా పూర్తయిన తర్వాత ఫ్యామిలీతో ఓ వెకేషన్‌కు వెళ్లడం ఆయనకు అలవాటే. ఇది ఆయనకు మానసికంగా మంచి రిలీఫ్‌ను ఇస్తుంది.'గుంటూరు కారం' షూటింగ్ టైమ్‌లో మహేష్ బాబుకు వరుసగా వ్యక్తిగత సమస్యలు ఎదురయ్యాయి. ఒకే ఏడాదిలోనే తల్లి ఇందిరా దేవి, తండ్రి కృష్ణ, అన్నయ్య రమేష్ బాబును కోల్పోయాడు. ఈ విషాద సమయంలో కూడా మహేష్ తన బాధను బయటపడనివ్వకుండా, కుటుంబానికి మద్దతుగా నిలిచిన తీరు అసాధారణం. ఈ విషయాన్ని మహేష్ భార్య నమ్రత శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. మహేష్ తన బాధను లోపలే దాచుకున్నాడు. తాను ఎక్కడా కుంగిపోకుండా కుటుంబానికి బలంగా నిలిచాడు. తల్లిదండ్రులను, అన్నయ్యను కోల్పోయిన తర్వాతా అందరికీ ఆత్మస్థైర్యం ఇచ్చాడు మహేష్ అని శిల్పా తెలిపారుఇక తన సోదరి గురించి మాట్లాడుతూ.. నమ్రత అంటే నాకు చాలా ఇష్టం, ఆమె కూడా నన్ను చాలా స్నేహపూర్వకంగా చూసుకుంటుంది అని చెప్పుకొచ్చింది శిల్పా.. 90లలో కొన్ని బాలీవుడ్ సినిమాల్లో నటించిన శిల్పా శిరోద్కర్, ఇటీవల బిగ్ బాస్ హిందీ సీజన్ 18లో కంటెస్టెంట్‌గా పాల్గొంది. ఆమె అప్పుడప్పుడూ మహేష్ ఫ్యామిలీ గురించి మాట్లాడుతూ అభిమానులని అలరిస్తూ ఉంటుంది. మహేష్ బాబు విషయానికి వస్తే.. ప్రస్తుతం మహేష్ బాబు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఒక భారీ యాక్షన్ అడ్వెంచర్ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఇది %ూవీదీ%29 పేరుతో ఓ బిగ్గెస్ట్ పాన్ ఇండియా మూవీగా రూపుదిద్దుకుంటోంది. 2027లో ఈ చిత్రం విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. మహేష్ బర్త్‌డే సందర్భంగా ఆగస్ట్ 9న ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ వస్తుందన్న ఊహాగానాలు జోరందుకున్నాయి.

## 'హరి హర వీర మల్లు' వీఎఫ్‌ఎక్స్‌పై విమర్శలు దిద్దుబాటు చర్యలకు దిగిన మేకర్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'హరి హర వీర మల్లు' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సినిమా స్టోరీ బాగున్న కూడా వీఎఫ్‌ఎక్స్ (విజువల్ ఎఫెక్ట్స్) దారుణంగా ఉండడంతో తీవ్ర విమర్శలను ఎదుర్కొంటుంది. దీంతో ఈ చిత్ర నిర్మాతలు కొన్ని సన్నివేశాలను రీ-ఎడిట్ చేయాలని లేదా పూర్తిగా తొలగించాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం.ఈ సినిమా చూసిన ప్రేక్షకులు చిత్రంలోని గ్రాఫిక్స్ నాణ్యతపై సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. చాలా కీలక సన్నివేశాలతో పాటు, ముఖ్యంగా గుర్రపు స్వారీ, భారీ యుద్ధ సన్నివేశాల్లో వీఎఫ్‌ఎక్స్ చాలా పేలవంగా ఉందని, ఇది సినిమాటిక్ అనుభూతిని తీవ్రంగా దెబ్బతీసిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొన్ని రివ్యూలలో అయితే, సినిమాలోని రెండో సగం పూర్తిగా వీఎఫ్‌ఎక్స్ లోపాలతో నిండి ఉందని విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శల కారణంగా, నిర్మాణ సంస్థ రీ-ఎడిటింగ్ గురించి సీరియస్‌గా ఆలోచిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ



విషయంలో చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.ఈ సినిమా విడుదల కాకముం దు, నిర్మాత ఏ.ఎం. రత్నం 'హరి హర వీర మల్లు' భారీ బడ్జెట్‌తో కూడుకున్న పీరియడ్ ఫిలిం అని, 5 దేశాల్లో వీఎఫ్‌ఎక్స్ చేయిం చామని, దీనికోసం రూ. 250 కోట్లు ఖర్చు చేశామని పదేపదే చెప్పిన విషయం తెలిసిందే. అయితే, సినిమా చూసిన తర్వాత అభిమానులు మరి గ్రాఫిక్స్ ఏంటి ఇలా ఉన్నాయని ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద, 'హరి హర వీర మల్లు' సినిమాకు వీఎఫ్‌ఎక్స్ విషయంలో తీవ్ర నెగటివ్ టాక్ రావడంతో, మేకర్స్ దీనిని సరిదిద్దుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

## వార్2 ట్రైలర్ వచ్చేసింది ఎన్టీఆర్ దుమ్ము దులిపేశాడు

బాలీవుడ్ సూపర్‌స్టార్ హృతిక్ రోషన్ టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించి భారీ బడ్జెట్ చిత్రం వార్2 . మరో నెల రోజుల్లో ప్రేక్షకులకు ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన టీజర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. బ్రహ్మాస్త్ర తర్వాత అయాన్ ముఖర్జీ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయడం గమనార్హం. ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే సినిమా రిలీజ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్ చేసి ప్రమోషన్ కార్యక్రమాలు షురూ చేసేందుకు మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు.అంతేగాక హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ఇద్దరూ తమ 25 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 'వార్ 2' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు యశ్ రాజ్ ఫిల్మ్సంస్థ ఇప్పటికే వెల్లడించింది. ఈ క్రమంలో వీరు చెప్పినట్లుగానే సరిగ్గా శు క్రవారం ఉదయం ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్‌ను గమనిస్తే ముందుగా వచ్చిన టీజర్‌ను మించి విజువల్ గ్రాండియర్గా ఉంది. యాక్షన్ సీన్స్ హాలీవుడ్ లెవల్‌లో, మొదటి భాగాన్ని మించి సన్నివేశాలు తెరకెక్కించినట్లు




అర్థమవుతోంది. ప్రస్తుతం ఈ ట్రైలర్ ప్రపంచ వ్యాప్తంగా దుమ్ము లేపుతోంది. కియారా గ్లామర్‌తోనే కాకుండా యాక్షన్ సీన్లలోనూ అదరగొట్టింది.ఇదిలాఉంటే.. ఈ మూవీలో యశ్‌రాజ్ యూనివర్స్ చిత్రాల నుంచి పలు సర్‌ప్రైజ్‌లు ఈ సినిమాలో సర్‌ప్రైజ్ క్యామియోలు ఉండనున్నట్లు సమాచారం.ఇక వార్ మరో 20 రోజుల్లో రిలీజ్ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికే హంగామా చేసు న్నారు. ముఖ్యంగా ట్రైలర్ రిలీజ్ సందర్భంగా సుదర్శన్ థియేటర్ వద్ద ఫ్యాన్స్ చెలరేగి పో యారు. భారీ కటౌట్లు ఏర్పాటు చేసి పాలాభిషేకాలు, హారతులు ఇస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. వారిని ఆపడం ఇప్పట్లో వారు హంగామా సృష్టిస్తున్నారు. ఇది ఇలానే సినిమా రిలీజ్ వరకు కొనసాగేలా తెలుస్తోంది.


## హరిహర వీరమల్లు సినిమా కోట చివరి చిత్రం ఆయన ఏ పాత్రలో కనిపించారంటే



తెలుగు చిత్ర పరిశ్రమలో కోట శ్రీనివాసరావు విలక్షణ నటుడిగా ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. 1978లో చిరంజీవి సినిమా ప్రాణం ఖరీదు చిత్రంతో ఆయన ఇండస్ట్రీకి ఆరంగేట్రం చేశారు. కమెడియన్ గా , విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సుమారు 850 సినిమాల్లో నటించిన ఆయనని భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. అలాగే ఆయన నటనా ప్రతిభకు ప్రతీకగా తొమ్మిది నంది అవార్డులు కూడా దక్కాయి. కోట శ్రీనివాసరావు నటుడిగానే కాకుండా రాజకీయ వేత్తగానూ రాణించారు. 1999-2004 మధ్య కాలంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన తర్వాత పాలిటిక్స్‌కి దూరంగా ఉండి తన దృష్టి మొత్తం సినిమాలపైనే పెట్టారు. అనంతరం అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన ఆయన ఎక్కువగా సినిమాల్లో కనిపించలేదు. చివరిగా పవన్ కల్యాణ్ హరి హర వీరమల్లులో నటించారు కోట.కోట నటించిన చివరి చిత్రం హరి హర వీరమల్లు జులై 24న విడుదల కాగా, ఆయన జూలై 13న కన్నుమూసిన విషయం తెలిసిందే. వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, తుదిశ్వాస విడిచారు. కోట మరణించిన 11 రోజులకి ఆయన చివరిసారి నటించిన చిత్రం 'హరిహర వీరమల్లు' థియేటర్లలో విడుదలైంది. కొద్ది సంవత్సరాలుగా సినిమాలకు దూరంగా ఉన్నా, మంచి కథలు వస్తే నటించేందుకు ఆసక్తి చూపుతూ వచ్చారు. ఈ క్రమంలో కొన్ని చిత్రాల్లో ముఖ్య పాత్రలు పోషించారు కోట శ్రీనివాసరావు . అదే తరహాలో, పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహర వీరమల్లు' సినిమాలో ఆయన ఒక కీలక పాత్రలో నటించారు.ఈ సినిమాలో కోట 'కొల్లూరు సంస్థాన రాజు'గా కనిపించారు. సినిమా మధ్యలో పవన్ కళ్యాణ్‌తో కలిసి కొన్ని సన్నివేశాలలో నటించడంతో అభిమానులకు ఇది మరింత ప్రత్యేక అనుభూతిని కలిగిస్తోంది. తెరపై సుమారు 5 నిమిషాలపాటు ఆయన కనిపించినా, ప్రేక్షకుల హృదయాల్లో మాత్రం చెరగని ముద్ర వేసారు. చివరి సినిమాలో ఆయన నటనను చూసి అభిమానులు భావోద్వేగానికి గురవుతున్నారు. ఆయన స్వరంలో, చూపులో, మాటల్లో కనిపించిన జీవం మళ్లీ తళుక్కున మెరిసింది. "ఇది ఆయన చివరి సినిమా అనగానే కన్నీళ్లు ఆగలేదంటూ" పలువురు అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేస్తున్నారు. చిత్రంలో కోట శ్రీనివాసరావు పాత్ర చిన్నదే అయినా సినిమాకి పునాదిగా మారింది. తన పాత్రను ఆయన తనదైన శైలిలో నటించి అలరించారు.

## ఏపీలో కింగ్‌డమ్ టికెట్ల ధర పెంపు

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన చిత్రం 'కింగ్‌డమ్'. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్ ఆకట్టుకున్నాయి. ఈ నెల 31న సినిమా విడుదలవుతోంది. ఈ నేపథ్యంలోనే టికెట్ ధరల పెంపు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇటీవలె మేకర్స్ విజ్ఞప్తి చేసుకున్నారు. గురువారం టికెట్ల ధరను పెంచుకోవడానికి చిత్రబృందానికి ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సినిమా విడుదలైన రోజు నుంచి




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com